


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక





సంపుటి: 3 సంచిక: 221, పేజీలు - 09

మంగళవారం, నవంబర్ 14, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## తెలంగాణ ఎన్నికల్లో
# ఆంధ్ర పార్టీల హడావుడి

- ఎత్తులకు పైఎత్తులతో అధికారం వైపు అన్ని పార్టీల చూపు
- ప్రజలను ఆకట్టుకునే విధంగా రకరకాల హామీలు
- కాంగ్రెస్ గెలుపుకు పరోక్షంగా టీడీపీ మద్దతు
- బీఆర్ఎస్ గెలుపుకు వైసీపీ మద్దతు
- బీజేపీతో జతకట్టిన జనసేన




**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఒక పార్టీపై మరొక పార్టీ తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకుంటు పైచేయి సాధించే ప్రయత్నం చేస్తున్నాయి. ఇక మీడియా, సోషల్ మీడియాలో ఎన్నికల ప్రచారంను ఓరెత్తిస్తున్నాయి. కచ్చితంగా అధికారంలోకి వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని, ప్రజలను ఆకట్టుకునే విధంగా రకరకాల హామీలు ఇస్తు, ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. తెలంగాణలో ఎన్నికల తంతు ఈ విధంగా ఉండగానే, ఏపీలోని రాజకీయ పార్టీలు తెలంగాణ ఎన్నికలపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఏపీలోని ప్రధాన పార్టీలైన వైసీపీ , టీడీపి, జనసేనలు తెలంగాణ ఎన్నికల్లో పరోక్షంగా కొన్ని పార్టీలకు మద్దతునిస్తుండడం గమనార్హం. ఏపీలో టీడీపీతో పొత్తులో ఉన్న జనసేన , తెలంగాణలో బీజేపితోను పొత్తు పెట్టుకుంది. అక్కడ బీజేపితో పొత్తులో భాగంగా కొన్ని స్థానాల్లో జనసేన పోటీ చేస్తుంది. దీంతో బీజేపికి మద్దతుగా జనసేన ఎన్నికల ప్రచారంలోకి దిగింది. ఇక తెలంగాణ ఎన్నికలకు దూరంగా ఉన్న తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ కు మద్దతుగా నిలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏపీలో టీడీపీకి మేలు జరుగుతుంది అని ఆ పార్టీ అంచనా వేస్తోంది. కాంగ్రెస్ ను గెలిపించాలనే ఉద్దేశంతోనే తెలంగాణలో టీడీపి పోటీకి దూరంగా ఉందని, ఆంధ్ర సెటిలర్స్ ఓట్లన్నీ కాంగ్రెస్ కు బదిలీ చేసే విధంగా టీడీపి ప్రయత్నిస్తోంది. అయితే అధికారికంగా కాంగ్రెస్ కు మద్దతు పలకక పోయిన , కాంగ్రెస్ గెలిచే విధంగా టీడీపి అన్ని ప్రయత్నాలు చేస్తుంది. ఇక ఏపీ అధికార పార్టీ వైసీపీ తెలంగాణ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను గెలిపించే

6లో ▶

## అయోధ్యకు
# ఉచితంగా తీసుకెళ్తాం

- ఎంపీలో అమిత్ షా కీలక హామీ



**భోపాల్ (ప్రశ్న న్యూస్)** మధ్యప్రదేశ్ లో కూడా ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. ఎలాగైనా అక్కడ అధికారాన్ని నిలుపుకోవాలని బీజేపీ విపరీతంగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే కేంద్ర హోంమంత్రి అమిత్ షా విదిశా జిల్లాలోని సిరోంజ్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సిరోంజ్ ప్రాంత బీజేపీ అభ్యర్థి ఉమాకాంత్ శర్మకు మద్దతుగా ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. జనవరి 22న అయోధ్య రాంలాలా జీవితానికి అంకితం చేయనున్నట్లు అమిత్ షా తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డాక మధ్యప్రదేశ్ ప్రజలందరికీ రాంలాలా దర్శనం ఉచితంగా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ వ్యాఖ్యలపై అక్కడున్న ఓ బీజేపీ సీనియర్ నేత స్పందిస్తూ అయోధ్య రామ మందిర దర్శనం కోసం మేం డబ్బులు ఖర్చు పెట్టాలా? అని అడిగారు. దీనిపై అమిత్ షా స్పందిస్తూ మీరు ఎలాంటి ఖర్చు చేయొద్దని, వచ్చే ఎన్నికల్లో మధ్యప్రదేశ్ లో బీజేపీ మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, రాష్ట్ర ప్రజలకు అయోధ్య రామ మందిర దర్శనం ఉచితంగా కల్పిస్తామని అన్నారు. అయితే, దశల వారీగా ప్రజలను అయోధ్యకు తీసుకెళ్తామని చెప్పారు. తమ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఈ హామీని పెట్టినట్లుగా అమిత్ షా స్పష్టం చేశారు. భారీ ఓట్లతో బీజేపీని గెలిపించాలని అమిత్ షా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నేను బీజేపీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రామ మందిర నిర్మాణం ఎప్పుడని రాహుల్ గాంధీ పదే పదే అడిగేవారని అమిత్ షా గుర్తు చేశారు. 2024 జనవరి 22న అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠ జరగుతుందని ఆ ప్రశ్నకు ఇప్పుడు సమాధానం చెబుతున్నానని అమిత్ షా తెలిపారు.

6లో ▶

## కాంగ్రెస్ వస్తే రైతు బంధు బంద్ చేయబోం

- కేసీఆర్‌వి అన్నీ మతిలేని మాటలు



**వికారాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ అధికారంలో ఉండగానే దౌల్తాబాద్‌లో అభివృద్ధి, సంక్షేమం జరిగిందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం వికారాబాద్ జిల్లా దౌలతాబాద్‌లో విజయభేరి యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్రూం, దళితులకు మూడెకరాలు, కాలేజీలు తెస్తామని బీఆర్ఎస్ నేతలు చెప్పారని, పదేళ్లలో ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. కానీ మళ్లీ గెలిపించాలని అడుగుతున్నారని విమర్శించారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పూర్తి కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. నియోజకవర్గంలో

6లో ▶

## 11 అంశాలతో టీడీపీ-జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టో

- టీడీపీ, జనసేన జాయింట్ మేనిఫెస్టో కమిటీ తొలి భేటీ
- 11 అంశాలతో మినీ మేనిఫెస్టో రూపకల్పన
- జనసేన సౌభాగ్య పథానికి మినీ మేనిఫెస్టోలో చోటు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని నిర్ణయించిన టీడీపీ-జనసేన ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పనకు కసరత్తు ప్రారంభించాయి. దసరా పర్వదినం రోజున టీడీపీ, జనసేన జేఏసీ తొలిసారి సమావేశం కాగా దీపావళి ముగిసిన మరుసటి రోజు జాయింట్ మేనిఫెస్టో కమిటీ తొలిసారి భేటీ అయ్యింది. ఈ కమిటీలో టీడీపీ తరఫున యనమల రామకృష్ణుడు, అశోక్ బాబు, పట్టాభి పాల్గొనగా జనసేన నుంచి వరప్రసాద్, ముత్తా శశిధర్, శరత్ కుమార్ పాల్గొన్నారు. ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పనలో భాగంగా టీడీపీ ఆరు అంశాలను ప్రతిపాదించగా జనసేన 5 అంశాలను ప్రతిపాదించింది. దీంతో 11 అంశాలతో మినీ మేనిఫెస్టోను రూపొందించామని ఇరు పార్టీల నేతలు తెలిపారు. వివిధ వర్గాల నుంచే వచ్చే ప్రతిపాదనలను పరిశీలించాక పూర్తి స్థాయిలో మేనిఫెస్టోను రూపొందిస్తామని నేతలు తెలిపారు. యువతకు ఉపాధి కల్పించడంపై ఈ మేనిఫెస్టోలో ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. స్టార్టప్‌ల ఏర్పాటుకు రూ.10 లక్షల వరకు రాయితీ ఇవ్వడం, ఆక్వా, ఉద్యాన, పాడి రైతులకు ప్రోత్సాహకాలు కల్పించడం, రాజధానిగా అమరావతిని కొనసాగించడం లాంటి అంశాలను మినీ మేనిఫెస్టోలో పొందుపర్చారు. పేదలకు ఉచితంగా ఇసుక ఇవ్వాలని, కార్మిక సంక్షేమం పట్ల శ్రద్ధ పెట్టాలని బీసీలకు అండగా

6లో ▶

## 27 నుంచి రాష్ట్రంలో సమగ్ర కుల గణన

- సచివాలయ సిబ్బందితో డిజిటల్ విధానంలో ప్రక్రియ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో సమగ్ర కుల గణనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నెల 27 నుంచి ప్రక్రియను ప్రారంభించాలని సర్కారు నిర్ణయించింది. ఈ ప్రక్రియను పూర్తిగా డిజిటల్ విధానంలో చేపట్టనుంది. ఇందుకోసం ప్రత్యేక ప్రశ్నావళితో యాప్ సిద్ధం చేస్తోంది. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఈ కుల గణన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

### వాలంటీర్లు దూరం

న్యాయపరమైన సమస్యలు తలెత్తే అవకాశాలు ఉండడంతో వాలంటీర్లను ఇందులో భాగస్వామ్యం చేయడం లేదని తెలుస్తోంది. సచివాలయ ఉద్యోగులు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి, సమాచారాన్ని సేకరిస్తారు. వీరు సేకరించిన సమాచారంపై అధికారులు రీవెరిఫికేషన్ కూడా నిర్వహిస్తారు. ప్రతి సచివాలయ పరిధిలో 10 శాతం ఇళ్లల్లో రీ వెరిఫికేషన్ చేస్తారు. ఓ ప్రత్యేక అధికారితో రీ వెరిఫకేషన్ ప్రక్రియ

6లో ▶

## తెలంగాణ బీజేపీ
# మేనిఫెస్టో రిలీజ్ డేట్ ఫిక్స్

- మేనిఫెస్టోలో కీలక హామీలు.?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో విడుదలకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఈ నెల 17వ తేదీన బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యాటనకు రానున్నారు. అదే రోజు మేనిఫెస్టో విడుదల చేయనున్నట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి. సోమాజిగూడలోని బీజేపీ మీడియా సెంటర్‌లో అమిత్ షా తెలంగాణ బీజేపీ మేనిఫెస్టో రిలీజ్ చేయనున్నారు. అనంతరం అమిత్ షా రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేయనున్నారు. పోలింగ్ తేదీ సమీపిస్తుండంతో ప్రచారం స్పీడప్ చేయనున్నారు. 17వ తేదీ ఒకేరోజున అమిత్ షా నాలుగు సభల్లో పాల్గొననున్నారు. నల్లగొండ, వరంగల్, గద్వాల్, రాజేంద్రనగర్‌లో జరిగే పబ్లిక్ మీటింగ్స్‌కు అమిత్ షా హాజరకానున్నారు. మేనిఫెస్టోలో ఏ ఏ అంశాలు ఉంటాయన్నదానిపై ఆసక్తి ఏర్పడింది. తెలంగాణలో సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని ఇప్పటికే రాష్ట్ర బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి తెలిపారు. అలాగే విద్య, వైద్యం ఉచితంగా అందించే హామీ ఇవ్వనున్నట్లుగా తెలుస్తోంది. మేనిఫెస్టోలో జాబ్ క్యాలెండర్, ఉపాధి అవకాశాలపై హామీలు ఉండే అవకాశం ఉంది.

6లో ▶

# ముగిసిన నామినేషన్ల స్క్రూటినీ

- జానారెడ్డి సహా పలువురి నామినేషన్ల తిరస్కరణ




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియ ముగిసింది. ఈ ప్రక్రియలో కీలక వ్యక్తుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. వీరిలో కాంగ్రెస్ సీనియర్ నేత జానా రెడ్డి నామినేషన్ కూడా ఉంది. ఆయన ఈ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఆయన తనయుడు జయవీర్ రెడ్డి నాగార్జున సాగర్ నుంచి నామినేషన్ వేశారు. అక్కడే జానారెడ్డి కూడా నామమాత్రపు నామినేషన్ వేయగా, అది తాజాగా తిరస్కరణకు గురైంది. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా చాలా నియోజక వర్గాల్లో భారీ సంఖ్యలో నామినేషన్లు

# బీఆర్ఎస్ పుట్టిందే ప్రజల కోసం



### పార్టీలను చూసి ఓటేయండి

నర్సంపేట (ప్రశ్న న్యూస్) ప్రజాస్వామ్య భారతదేశంలో ఎన్నికలు వస్తే అబద్దాలు చెబుతారని, అభాండాలు వేస్తారని ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నర్సంపేటలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ జరిగింది. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ జనాల్లో ఎన్నికలపై చర్చ వచ్చినప్పుడే ప్రజలు గెలుస్తారని చెప్పారు. ఓటర్లు అభ్యర్థులతో పాటు పార్టీలను సైతం చూడాలని ఆయన అన్నారు.

### బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం

6లో ▶

# నాంపల్లి అగ్ని ప్రమాదంలో అంతులేని విషాదం

- మృతుల్లో 4 రోజుల పసికందు - విషాదం నింపిన నాంపల్లి అగ్ని ప్రమాదం
- ఒకే కుటుంబంలో ఆరుగురు మృతి - పరారీలో భవన యజమాని
- నాంపల్లి అగ్ని ప్రమాదంపై అగ్ని మాపక శాఖ కీలక ప్రకటన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నాంపల్లి బజార్‌ఘాట్‌లో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనలో 4 రోజుల పసికందు కూడా మృతిచెందినట్లు తెలిపారు. పుట్టిన నాలుగు రోజులకే పసికందు చనిపోవటం స్థానికంగా విషాదం నింపింది. ఇక ఈ ప్రమాదంలో మొత్తం మృతుల సంఖ్య 9కి చేరింది. మృతులు సమీన్, జాకీర్ హుస్సేన్, నిఖత్ సుల్తానా, మహ్మద్ అజాం, హబీబుల్, రెహానా, తుహార ఫర్హీన్, తూబ, తరూబాగా గుర్తించారు. ఈ ఘటనపై అగ్ని మాపక శాఖ కీలక ప్రకటన చేసింది. కెమికల్ డ్రమ్ముల వల్లే అగ్ని ప్రమాదం జరిగిందని తేల్చిచెప్పింది. బిల్డింగ్ లో ఫైర్ సేఫ్టీ లేదని అధికారులు వెల్లడించారు. 'నవంబర్

6లో ▶




# కాంగ్రెస్ యాడ్స్‌పై ఈసీ బ్యాన్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికల వేళ తెలంగాణ కాంగ్రెస్ కు మరో షాక్ తగిలింది. మీడియాలో కాంగ్రెస్ ప్రచార ప్రకటనలపై ఎన్నికల సంఘం నిషేధం విధించింది. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే ప్రకటనలపై బ్యాన్ విధించారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఓటమి భయం పట్టుకున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ఒత్తిడితోనే ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ ఆరోపించింది. అసలే ఎన్నికల్లో సోషల్ మీడియా వినియోగం అత్యధిక స్థాయికి చేరుతున్న సంగతి తెలిసిందే. అన్ని పార్టీలు సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటున్నాయి. అయితే, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పైన సూటిగా ప్రకటనలను తయారు చేయించింది. ఏకంగా

6లో ▶

# బండారి లక్ష్మారెడ్డి గెలుపుకు శ్రీ తిరుమల హార్మోని అపార్ట్మెంట్స్ సంపూర్ణ మద్దతు



కాప్రా (ప్రశ్న న్యూస్ ) ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ లోని శ్రీ తిరుమల హార్మోని అపార్ట్మెంట్స్ కి విచ్చేసిన ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి నీ కాలనీ అధ్యక్షులు చరణ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసిన కాలనీ వాసులు, పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో కెసిఆర్ నాయకత్వంలో ఉప్పల్ నియోజకవర్గం చాలా అభివృద్ధి చెందిందంటూ, మరింత అభివృద్ధి చెందాలంటే, బండారి లక్ష్మారెడ్డి లాంటి నిత్యం పేద ప్రజల కోసం ఆరాటపతూ, అత్యవసర పరిస్థితుల్లో వెళ్ళిన వారిని ఆదుకునే గొప్ప మనసున్న వ్యక్తి, తమ ఉప్పల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా రావాలని బలంగా కోరుకుంటూ ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ, కారు గుర్తుకు ఓటేసి, భారీ మెజారిటీతో బండారి లక్ష్మారెడ్డి నీ గెలిపిస్తామంటూ తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, విష్ణు, సుబ్బారావు, మురళి పంతులు, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాచిక పారినట్టేనా?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాలు రోజుకో మలుపు తీసుకుంటున్నాయి. ఎవరు ఏ పార్టీలో ఉంటారో, ఎవరు ఏ పార్టీ కండువా కప్పుకుంటారో అంతు చిక్కడం లేదు. మొన్నటిదాకా విమర్శలు చేసుకున్న వారు అన్నదమ్ముల్లాగా కలిసిపోతున్నారు. అన్నదమ్ముల్లా ఉన్నవారు ఒక్కసారిగా శత్రువులవుతున్నారు. ఇది చూసిన జనం ముక్కున వేలేసుకుంటున్నారు. ఒకప్పుడంటే రాజకీయాల్లో విలువలు ఉండేవి. ఇప్పుడు ఆ విలువలు భూస్థాపితం అయిపోయాయి కాబట్టి పెద్దగా ఆలోచించాల్సిన పనిలేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ప్రభాకర్ రెడ్డి పై హత్యాయత్నం, గువ్వల బాల్ రాజ్ ఉదంతం తర్వాత తెలంగాణ రాజకీయాల్లో అనుకోని మార్పు చోటుచేసుకుంది. బయటికి ఉప్పు, నిప్పులాగా ఉన్న బీఆర్ఎస్ – బీజేపీ వ్యవహారంలో తాజాగా ఒక రాజకీయ పార్టీ చేరింది. ఎన్డీఏ కూటమి లో ఉన్న ఆ పార్టీ కేసీఆర్ కు జై కొట్టింది.

**- మద్దత్తు పలికింది**

తెలంగాణ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేస్తోంది. సాధారణంగా ఇలాంటి సమయంలో బీజేపీకి ఎన్డీఏ కూటమిలో ఉన్న పార్టీలు మద్దతు పలకడం సహజం. కానీ ఆ పరిస్థితులకు భిన్నంగా ఎన్డీఏ కూటమిలో ఉన్న "జనతా దళ్ ఎస్" భారత రాష్ట్ర సమితికి మద్దతు పలికింది. ఆ పార్టీ అధినేత కుమారస్వామి హైదరాబాదులో కాకుండా నేరుగా బెంగళూరులోనే ఒక ప్రకటన చేశారు కర్ణాటక రాష్ట్రంలో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడం లేదు. ఎన్నికల ముందు ఐదు హామీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ అధికారంలోకి వచ్చింది. వాటిని అమలు చేయలేక పూర్తిగా చతికిల పడింది. తెలంగాణలో కూడా ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తోంది అని కుమారస్వామి ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ రైతులకు పదివేల చొప్పున ఇస్తున్నారు. ఇప్పుడు దానిని 15 వేలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది ఇక్కడ కాంగ్రెస్ నాయకులకు తెలియనిది ఏమిటంటే 73,000 కోట్లకు పైగా రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో వేశారు. గతంలో కర్ణాటకలో ఎకరానికి 4000 మాత్రమే ఇచ్చేవారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ నాలుగు వేలు కూడా ఇవ్వడం లేదు. కేసీఆర్ ప్రభుత్వం 24 గంటల పాటు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తోంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి ఇస్తున్నది కేవలం రెండు గంటల కరెంటు మాత్రమే అని కుమారస్వామి ధ్వజమెత్తారు. కుమారస్వామి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుండగా భారత రాష్ట్ర సమితి మాత్రం తనకు అనుకూలంగా ప్రచారం చేసుకుంటున్నది.

**-గతంలో కేసీఆర్ తో భేటీ**

కుమారస్వామి గతంలో ప్రగతి భవన్ వచ్చారు. ముఖ్య మంత్రి కేసీఆర్ తో పలుమార్లు భేటీ అయ్యారు. అంతేకాదు కేసీఆర్ భారత రాష్ట్ర సమితి ఏర్పాటు చేస్తానంటే మద్దతు ఉంటుందని ప్రకటించారు. అప్పట్లో కర్ణాటక ఎన్నికలు జరుగుతున్నప్పుడు కుమారస్వామికి కేసీఆర్ మద్దతు ప్రకటించారు. కానీ తీరా ఎన్నికల విషయానికి వచ్చేసరికి కేసీఆర్ యూ టర్న్ తీసుకున్నారు. అప్పట్లో భారత రాష్ట్ర సమితి ఢిల్లీ కార్యాలయ ప్రారంభోత్సవానికి కూడా కుమారస్వామి వెళ్లలేదు. ఆ తర్వాత కర్ణాటక ఎన్నికల్లో కుమారస్వామి పార్టీ ఘోరంగా ఓడిపోవడంతో ఆయన సంచలన నిర్ణయం తీసుకున్నారు. భారతీయ జనతా పార్టీకి మద్దతు ప్రకటించారు ఎన్డీఏ చేరుతున్నామని ప్రకటించారు. ఎన్డీఏ కూటమిలో ఉన్నారు కాబట్టి సహజంగా ఇక్కడి బిజెపికి అనుకూలంగా మాట్లాడాల్సి ఉంటుంది. కానీ అందుకు భిన్నంగా కుమారస్వామి ప్రకటన చేయడం సంచలనాన్ని కలిగిస్తోంది. గత కర్ణాటక ఎన్నికల్లో కుమారస్వామికి భారత రాష్ట్ర సమితి నుంచి కనీస మాట సాయం కూడా దక్కలేదు. అలాంటి వ్యక్తి హఠాత్తుగా భారత రాష్ట్ర సమితి వైపు టర్న్ తీసుకోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# లక్ష మెజార్టీతో బండారి లక్ష్మారెడ్డి విజయం తథ్యం

**: మంత్రి కేటీఆర్**

**బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న కొండ్రోన్ పల్లి గిరిబాబు**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు మైనార్టీలకు వివిధ వర్గాల వారికి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు జరగబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కొండ్రాన్ పల్లి గిరిబాబు, కేసీఆర్ చేసిన అభివృద్ధిని, అమలుచేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై, బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాలు చూసి హర్షం వ్యక్తం




చేస్తూ, కేసీఆర్ నాయకత్వంలో మాత్రమే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని బలంగా నమ్మి ఉప్పల్ నియోజకవర్గంలో నెలకొన్న వివిధ సమస్యల పై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ఉప్పల్ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో బండారి లక్ష్మారెడ్డి ని గెలిపిస్తామని ఈ సందర్భంగా గిరిబాబు అన్నారు. రామంతపూర్ డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలు బలంగా ఉన్నారని అందరి సహాయ సహకారాలతో ఉప్పల్ నియోజకవర్గ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, పసుల ప్రభాకర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మల్లారెడ్డి ఖర్చును తట్టుకోలేకపోతున్న మైనంపల్లి

**నియోజకవర్గంలో ప్రచారంలో కాంగ్రెస్ వెనుకంజ**

**పేటీఎంలు, ఫోన్ పేతో హోరెత్తిస్తున్న మల్లారెడ్డి**

**విస్తృతమైన చెల్లింపులు చెస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి**





మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కీలకమైన మేడ్చల్, మల్కాజిగిరి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ప్రచారంలో వెనుకబడిపోయింది. ఈ నేపథ్యంలోనే మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి, మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ ఖర్చులోనూ వెనుకంజలో ఉన్నట్లు ఆయా నియోజకవర్గాల్లో జోరుగా టాక్ నడుస్తోంది.

**ఖర్చుకు వెనుకాడుతున్న మైనంపల్లి..**

ఈసారి ఎన్నికలు చాలా ఉత్కంఠగా జరగనున్నాయి. ఎన్నికల్లో గెలవాలంటే ప్రతీ ఓటు కీలకంగా మారనుంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు, తండ్రి తనయులు రెండు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ తరుపున ఓటమి చవిచూడనున్నట్లు తెలుస్తోంది. అధికార పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థులు ఖర్చులో, ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఇదే సమయంలో మైనంపల్లి ఫాథర్ అండ్ సన్ కేవలం మాటలకే పరిమితమయ్యారు. దీంతో ఓటర్లు అధికార పార్టీవైపే మొగ్గుచూపనున్నట్లు సమాచారం.

**ఖర్చు పెడితేనే ప్రధాన ప్రతిపక్షానికి**



**విజయం..**

ఎన్నికల ప్రచారం సుమారుగా మరో 15 రోజులున్నాయి. ఈనెల 30న పోలింగ్ జరగనుంది. పోలింగ్ కి ఒక్క రోజు, లేదా 2 రోజుల ముందే ప్రచారాన్ని ముగించాల్సి ఉంటుంది. ఇదే సమయంలో ప్రచార పర్వానికి మరో 15 రోజులు మాత్రమే గడువు ఉంది. ఇప్పటికైనా నియోజకవర్గంలో పట్టు సాధించాలంటే మామ అల్లుళ్ళ జోరును తగ్గించాలన్నా మైనంపల్లి ఖర్చు పెడుతూ ప్రచారం చేయాల్సిందేనని నియోజకవర్గంలో చర్చ సాగుతున్నట్లు తెలుస్తోంది.

**కాసులు గుమ్మరిస్తున్న మల్లారెడ్డి..**

మరోవైపు బీఆర్ఎస్ అభ్యర్థులు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి డబ్బులు విచ్చలవిడిగా ఖర్చుపెడుతున్నారన్న ప్రచారం జరుగుతుంది. ఓ వైపు డబ్బులను క్యాష్ రూపంలో పంచుతూనే, మరోవైపు ఫోన్ పే, పేటీఎం లాంటి డిజిటల్ పేమెంట్స్ రూపంలో ఓటర్లకు చెల్లిస్తున్నారు. గెదుపే లక్ష్యం గా మామ అల్లుళు పావులు కదుపుతున్నారు

**ఎలాగైనా గెలవాలని రూ. కోట్లు ఖర్చు..**

మల్కాజిగిరి, మేడ్చల్ నియోజకవర్గాల్లో ఈసారి ఎలాగైనా ఇద్దరూ గెలవాలన్న కసి మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డిలో కనిపిస్తుంది. ఈ మేరకు కోట్లాది రూపాయలను ఓటర్లకు పంచుతున్నారు. దీనిపై పోలీస్ శాఖ, ఎన్నికల సంఘం నిఘా పెట్టినా, ఆయా శాఖల అధికారులను మల్లారెడ్డి బోల్తా కొట్టిస్తున్నట్లు సమాచారం. అధికార యంత్రాంగాన్ని తప్పుదోవ పట్టిస్తూ యథేచ్ఛగా డబ్బులను ఓటర్లకు చేరేస్తున్నారని చర్చ సాగుతోంది.

**మీడియా మేనేజ్ మెంట్ లో మల్లారెడ్డే టాప్**

ఓవైపు ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్న మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డిలు, మరోవైపు మీడియాను, పాత్రికేయులను ఎంత ఖర్చైనా వెనుకాడకుండా కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గాల్లో స్థానికి విలేకర్లకు లక్షల్లో ముడుపులు అందినట్లు తెలుస్తోంది. మల్లారెడ్డి పై మర్రి రాజశేఖర్ రెడ్డి పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నా, మీడియా మేనేజ్ మెంట్ ద్వారా ఈసారి గట్టెక్కాలని మామ అల్లుడ్లు మంత్రి మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు భావిస్తున్నట్లు బీ గ్రేడ్ బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారు. అయితే మైనంపల్లి మాత్రం మీడియాను దూరంగా పెట్టారు రిపోర్టర్లను సైతం లెక్కచేయడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి మరి మైనంపల్లి గెలవాలి అనుకుంటున్నారో లేక ఓడాలి అనుకుంటున్నారో తెలియని పరిస్థితి.

# జగతిని జాగృతం చేసే దీప్తుల శోభావళే దీపావళి

భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి పండుగలు. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ తొలగిన ఆనందంలో ప్రజలు దీపావళి పండగ చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినపుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెపుతోంది. చీకటిని పారద్రోలుతు వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు. దీప మాళికల శోభతో వెలుగొందే గృహ అలంకరణ, ఆనంద కోలాహలంతో వెల్లివిరిసే ఆబాల గోపాలం, నూతన వస్త్రాలు, పిండివంటల ఘుమఘుమలు, బాణసంచా చప్పుళ్ళు, ఈ దివ్య దీపావళి సోయగాలు. ఈ పండుగ ప్రతియేటా ఆశ్వీయుజ అమావాస్య రోజున వస్తుంది. దీపాల పండుగకు ముందు రోజు ఆశ్వీయుజ బహుళ చతుర్థశి. దీనిని నరక చతుర్థశిగా జరుపుకుంటారు.

**లక్ష్మీ పూజ - దీపావళి**

**దీపం జ్యోతిః పరంబ్రహ్మ దీపం సర్వతమోపహమ్ ఎ**
**దీపేన సాధ్యతే సర్వమ్ సంధ్యా దీప నమో?స్తుతే ఎఎ**

దీపజ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా, మనోవికాసానికి, ఆనందానికి, నవ్వులకు, సజ్జనత్వానికి, సద్గుణ సంపత్తికి నిదర్శనంగా భావిస్తారు. మహిళామణులంతా ఆశ్వీయుజ బహుళ చతుర్దశి నుండి కార్తీక మాసమంతా సంధ్యా సమయంలో మట్టి ప్రమిదలలొ దీపాలను వెలిగిస్తారు. చివరకు ఈ దీపాలను ముత్తయిదువులు కార్తీక పౌర్ణమికి సముద్ర స్నానాలను ఆచరించి జీవనదులలో వదులుతారు. ఇవి సౌభాగ్యానికి, సౌశీల్యానికి, సౌజన్యానికి ప్రతీకలుగా భావిస్తారు. పైగా ఈ దీపావళీ పండగను శరదృతువులో జరుపుకోవడం విశేషం. మనోనిశ్చలతకు, సుఖశాంతులకు అనువైన కాలమిది. ప్రత్యేకంగా దీపావళి రోజున కేధారీశ్వర వ్రతం నోములను జరుపుకుంటారు.

**కేదారీశ్వర వ్రతం - నోములు**

హిందువులు ఆచరించే ఉత్కృష్టమైన వ్రతము. కార్తీక మాసములో చంద్రుడు కృత్తిక నక్షత్రంతో కలిసి వున్నరోజు కార్తీక పౌర్ణమి వస్తుంది. ఈరోజు ఇంటిల్లిపాది కఠోర ఉపవాసాలుండి కేదారేశ్వరుని రూపంలోను శివుడిని ధ్యానిస్తారు. ఈ నోము నోచుకున్నవారికి అష్టైశ్వర్యాలకు, అన్నవస్త్రాలకు లోటుండదని భక్తులకు అపారమైన నమ్మకం. వ్రతం పూర్తి చేసిన అనంతరం నక్షత్రదర్శనం చేసుకుని స్వామికి నివేదించిన వాటినే ప్రసాదంగా తీసుకుంటారు. ఈ వ్రత మహత్యం వలననే పార్వతీదేవి శివుని అర్ధశరీరాన్ని పొందినదని పురాణ ప్రతీతి. మహాలక్ష్మీ పూజను జరుపుకోవడానికి ఓ విశిష్టత ఉంది. పూర్వం దుర్వాస మహర్షి ఒకమారు దేవేంద్రుని ఆతిథ్యానికి సంతసించి, ఒక మహిమాన్వితమైన హారాన్ని ప్రసాదించాడు. ఇంద్రుడు దానిని తిరస్కార భావముతో తన వద్దనున్న ఐరావతం అను ఏనుగు మెడలో వ్రైస్తాడు అది ఆ హారాన్ని కాలితో తొక్కివేస్తుంది. అది చూచిన దుర్వాసనుడు ఆగ్రహము చెంది దేవేంద్రుని శపిస్తాడు. తత్ఫలితంగా దేవేంద్రుడు రాజ్యమును కోల్పోయి, సర్వసంపదలు పోగొట్టుకుని దిక్కుతోచక శ్రీహరిని ప్రార్థిస్తాడు. ఈ పరిస్థితిని గమనించిన శ్రీ మహావిష్ణువు దేవేంద్రుని ఒక జ్యోతిని వెలిగించి దానిని శ్రీ మహాలక్ష్మీ స్వరూపంగా తలచి పూజించమని సూచిస్తాడు. దానికి తృప్తిచెందిన లక్ష్మీదేవి అనుగ్రహంతో తిరిగి త్రిలోకాధిపత్యాన్ని, సర్వసంపదలను పొందాడని పురాణాలు చెబుతున్నాయి. ఆ సమయంలో శ్రీ మహావిష్ణువు చెంతనే ఉండే మహాలక్ష్మీదేవిని ఇంద్రుడు ఇలా ప్రశ్నించాడు. తల్లి నీవు కేవలం శ్రీహరి వద్దనే ఉండటం న్యాయమా, నీ భక్తులను కరుణించవా అని అడగగా దీనికి ఆ మాత సమాధానమిస్తు త్రిలోకాధిపతీ "నన్ను త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులకు వారి వారి అభీష్టాలకు అనుగుణంగా మహర్షులకు మోక్షలక్ష్మీ రూపంగా, విజయాన్ని కోరేవారికి విజయలక్ష్మీగా, విద్యార్థులు నన్ను ఆరాధిస్తే విద్యాలక్ష్మీగా, ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించే వారికి ధనలక్ష్మీగా, వారి సమస్త కోరికలు నెరవేర్చే వరలక్ష్మీదేవిగా ప్రసన్నురాలౌతానని" సమాధానమిచ్చింది. అందుచేత దీపావళి రోజున మహాలక్ష్మిని పూజించే వారికి సర్వసంపదలు చేకూరుతాయని విశ్వాసం

**నరక చతుర్దశి**

ఆశ్వయుజ బహుళ చతుర్దశి నరక చతుర్దశిగా ప్రసిద్ధి పొందింది. నరకాసురుడు అనే రాక్షసుడు సాధు జనాలను పీడిస్తు దేవ, మర్త్య లోకాలలో సంక్షోభాన్ని కలిగిస్తుంటాడు. కృతయుగంలో హిరణ్యాక్షుని వధించిన వరాహస్వామి, భూదేవికి అసుర సంధ్యా సమయంలో కాసురుడు జన్మిస్తాడు. అతడు లోక కంటకుడైనా మహావిష్ణువు వధించరాదని, తల్లియైన తన చేతిలోనే మరణించేలా భూదేవి వరం పొందుతుంది. మహావిష్ణువు ద్వాపర యుగంలో శ్రీకృష్ణ భగవానునిగా అవతరించినప్పుడు భూదేవి సత్యభామగా జన్మిస్తుంది. అప్పటికి నరకాసురుడు లోక కంటకుడై చేస్తున్న అధర్మ అకృత్యాలను అరికట్టడానికి సత్యభామా సమేతంగా తరలి వెళ్తాడు శ్రీకృష్ణుడు. వారి మధ్య జరిగిన భీకర సంగ్రామంలో భూదేవి అంశ అయిన సత్యభామ శరాఘాతాలకు నరకాసురుడు మరణిస్తాడు తన పుత్రుని పేరును కలకాలం నిలిచి ఉండేలా చేయమని సత్యభామ ప్రార్థించడంతో ఆ రోజు నరక చతుర్దశిగా పిలువబడుతుందని వరం ప్రసాదిస్తాడు శ్రీకృష్ణుడు. నరకాసురుని చెరనుండి సాధుజనులు,' పదహారువేలమంది రాజకన్యలు విడిపించబడ్డారు, ధర్మం సుప్రతిష్ఠమైంది. నరకాసురుని పీడ విరగడైందన్న సంతోషంతో ఆ మరుసటి రోజు ప్రజలు సంబరాలు జరుపుకుంటారు. ఈ సంబరాలు జరుపుకునే రోజు అమవాస్య కావడంతో, చీకటిని పారద్రోలుతు ప్రజలు దీపాల తోరణాలు వెలిగించి, బాణాసంచా కాల్చి వేడుక చేసుకున్నారు. కాలక్రమంలో అదే దీపావళి పర్వదినంగా మారింది.

**భగిని హస్త భోజనం**

దీపావళి కొన్ని ప్రాంతాల్లో అయిదు రోజుల పండుగగా జరుపుకుంటారు. ఆశ్వీయుజ బహుళ త్రయోదశితో ప్రారంభమైన దీపావళి వేడుకలు, కార్తీక శుద్ధ విదియ భగినీహస్త భోజనంతో ముగుస్తాయి. దీపావళి అయిన రెండో రోజు దీనిని జరుపుకుంటారు. భారతదేశంతో పాటు నేపాల్లో కూడా భగిని హస్త భోజనం జరుపుకొంటారు. ఈ రోజును పుష్ప ద్వితీయ, యమ ద్వితీయ, కాంతి ద్వితీయ, వంటి అనేక పేర్లతో పిలుస్తారు. భయ్యా ధూజ్ అనే పేరుతో ఉత్తరదేశంలో బాగా ప్రాచుర్యం పొందిన భగినీ హస్త భోజనం సోదరుని క్షేమానికి సంబంధించినదిగా ప్రసిద్ధి చెందింది. మన పురాణాల్లో కథ ప్రకారం యమధర్మరాజు సోదరి యమున. ఆమె వివాహమై వెళ్ళాక తన సోదరుడిని తన ఇంటికి ఎన్నోసార్లు పిలిచింది. కానీ యమధర్మరాజు వెళ్ళలేక పోయాడు. చివరికి ఒకసారి ఈ కార్తీక మాస విదియ రోజున యమున ఇంటికి వెళ్తాడు. సోదరుడు వచ్చాడని యమున సంతోషంగా పిండివంటలతో భోజనం పెట్టింది. చాలా రోజుల తర్వాత సోదరీ సోదరులు కలుసుకోవటంతో ఇరువురూ సంతోషించారు.

ఆ సంతోషంతో యమ ధర్మరాజు యమునని ఏదైనా వరం కోరుకోమన్నాడు. వాళ్ళు దేవతలు కనుక వారు కోరే వరాలు కూడా జన ప్రయోజనాలుగా వుంటాయి. ఆమె ఈ కార్తీకశుద్ధ విదియనాడు లోకంలో ఎక్కడైనా సరే, తన సోదరి ఇంటికి వెళ్ళ భోజనం చేసిన సోదరులకి ఆయురారోగ్యాలు ప్రసాదించమని అడిగింది. ఈ కోరికకి యమధర్మరాజు సంతోషించి, అలా వేడుక జరుపుకున్న వారికి అపమృత్యు దోషం (అకాల మరణం) లేకుండా వుంటుంది, ఆ సోదరి సౌభాగ్యవతిగా వుంటుంది అని వరాలిచ్చాడట. అందువలనే ఈ ఆచారం ఆచరణలోకి వచ్చింది.








# పండుగ వేళ ప్రాణాలు తీసిన అగ్ని కీలలు











హైదరాబాద్ క్రైం (ప్రశ్న న్యూస్)దీపావళి వేల గ్రేటర్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పలు చోట్ల అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ప్రమాదంలో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోగా,భారీ ఆస్తి నష్టం వాటిల్లినట్టు పోలీసుల విచారణలో వెల్లడైంది.చీకట్లో నుంచి వెలుగులను నింపే దీపాల కాంతులు వారి ప్రాణాల పట్ల యమ పాశాలయ్యాయి..

నాంపల్లి బజార్ గాట్ కెమికల్ గోడౌన్ లో,పాతబస్తీ చెత్త బజార్ చెప్పుల షాపులో , రంగారెడ్డి జిల్లా ఖానాపూర్ లో టెంట్ హౌస్ లో ,హైదరాబాద్ జిల్లా మధురనగర్ లో పరుపుల గోడౌన్ లో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోవడంతో స్థానిక నగరవాసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కోట్ల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్టు సమాచారం. నాంపల్లి చెత్త బజార్ లో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో 12 మంది సజీవ దహనమయ్యారు. దీపావళి పర్వ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం హాలిడే ప్రకటించడంతో బంధువుల ఇంటికి వచ్చి వారి జీవితాలు అగ్నికి ఆహుతి అయినట్లు సంఘటన స్థలంలో పంచనామా చేసిన పోలీసులు తెలిపారు.

### నాంపల్లి బజార్ ఘట్ లో గోర అగ్నిప్రమాదం.

నాంపల్లి బజార్ ఘాట్లలో ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక కెమికల్ గోదాంలో ఆస్మాత్తుగా మంటలు చలరేగడంతో, మొదటి రెండు అంతస్తులో ఉన్న కుటుంబాలను అగ్ని శకలాలకి ఆహుతి అయ్యారు. అండర్ గ్రౌండ్ లో ఉన్న కెమికల్ గోడౌన్ పేలడంతోనే ఈ అగ్ని కీలలు,పొగ పై అంతస్తులకు వ్యాపించగా భవనంలో నివసిస్తున్న వారు కాళీ బూడిద అయినట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని 7 ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పి వేసేందుకు ప్రయత్నం చేశారు. గ్రౌండ్ ఫ్లోర్ నుండి నాలుగో అంతస్తు వరకు మంటలు వ్యాపించి, తీవ్ర ప్రాణ నష్టానికి దారి తీసింది. ఈ ప్రమాదంలో 12 మంది మృతిచెందగా వారందరు కార్మికులు, అందులో ఒక చిన్నారి ఉన్నట్లు గుర్తించారు. మృతి చెందిన కార్మికుల మృతదేహాలను పంచనామా నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన మరి కొంతమందిని వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు ఈ ప్రమాదంపై పోలీసులు ఆరా తీశారు. కెమికల్ గోడౌను నిర్వహిస్తున్న యాజమాని రమేష్ జైస్వాల్ పరారీలో ఉన్నారని పోలీసులు వివరించారు.ఈ కెమికల్ గోడౌన్ నిర్వహణకు కావలసిన అనుమతి ఉందా లేదా అన్నది కూడా పోలీసుల ముందు పెద్ద సవాలుగా మారింది.అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న వెంటనే యాజమాన్యం ఎక్కడినుండి జారుకున్నట్లు పోలీసులు తెలిపారు.

### అగ్ని ప్రమాద బాధితులకు 50 లక్షలు ఇవ్వాలి కాంగ్రెస్ డిమాండ్.:

హైదరాబాద్ నాంపల్లి బజార్ ఘాట్ లో జరిగిన అగ్ని ప్రమాదంకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులతో కలిసి కాంగ్రెస్ నేతలు నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా ఈ కెమికల్ గోదాం విషయమై సంబంధిత అధికారులకు,పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని,సరైన సమయంలో చర్యలు తీసుకొని ఉంటే,ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా ఉండేవని,ప్రాణాలు కోల్పోయే వారు కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నివాసాలు మధ్య ఇలాంటి వాణిజ్య సముదాయాలు (ఫ్యాక్టరీలు) నెలకొల్పడం తప్పుపడుతూ, చనిపోయిన మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### మృతులందరూ కిరాయిదారులే,వివరాలు:

నాంపల్లి ప్రమాదంలో మృతి చెందిన వారందరూ ఆ అపార్ట్మెంట్ లో కిరాయికు ఉంటున్నారని విచారణలో తేలింది. అపార్ట్మెంట్ ఓనర్ రమేష్ జైస్వాల్ కు నగరంలో పలు కెమికల్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. ప్రమాదం చోటు చేసుకున్న అపార్ట్మెంట్ గ్రౌండ్ ఫ్లోర్,సెల్లర్ లో కెమికల్ డ్రమ్స్ నిలువ ఉంచారని ఈ ప్రమాదం చోటు చేసుకున్న తర్వాత మంటలు నాలుగు అంతస్తుకు వ్యాపించడంతో వారి ప్రాణాలు గాల్లో కలిసాయి.

### మృతుల వివరాలు:

మృతుల్లో బీడీఎస్ డాక్టర్ ఫరీదా,ఐఐటీ స్టూడెంట్ ఎండి ఆజం, హబీబుల్, రెహనా, సమీన్,జకీర్ హుస్సేన్,నిఖత్ సుల్తానా,ఫరీన్ (బిడిఎస్ డాక్టర్), ఒక ఐఐటీ విద్యార్థి గా గుర్తించారు.

### అగ్నిప్రమాద స్థలంలో కాంగ్రెస్, ఎంఐఎం మధ్య ఘర్షణ:

అసలే ఎన్నికల సమయం. నేతలందరూ ప్రజలకు అందుబాటులో ఉన్నారు ప్రచారంలో కొనసాగుతున్నారు, ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలిచారు. నాంపల్లి లో జరిగిన ప్రమాద స్థలంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే నేతల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. బాధితులు పరామర్శించిన నాంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి ఫెరోజ్ ఖాన్ తిరిగి వెళ్తున్న సమయంలో అడ్డుకున్న ఎంఐఎం పార్టీకి చెందిన కార్యకర్తలు అడ్డుకోవడంతో గొడవకు దారితీసింది. గొడవను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీ చార్జ్ చేయక తప్పలేదు.

మధురానగర్ లో అగ్నిప్రమాదం:

హైదరాబాద్ మధురానగర్ పోలీస్ స్టేషన్ సమీపంలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. స్థానిక పరుపుల గోడౌన్ లో అకస్మాత్తుగా మంటలు ఎగసిపడడంతో స్థానికులు భయంతో పరుగులు తీసి విషయాన్ని అగ్నిమాపక అధికారుల దృష్టికి తీసుకోరావడంతో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులకు తీసుకొచ్చారు. ప్రమాదంలో ఆస్తి నష్టం వాటిలినట్టు స్థానిక పోలీసులు వివరించారు.

### టెంట్ హౌస్లో అగ్నిప్రమాదం:

రంగారెడ్డి జిల్లా ఖానాపూర్ లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. స్థానిక నార్సింగ్ మున్సిపాలిటీలోని ఓ టెంట్ హౌస్ లో ఒక్కసారిగా మంటలు ఎగిసి పడడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఒక్కసారిగా మంటలు చెల్లారేగడంతో చుట్టుపక్కల ఉన్న వారు ఇళ్ల నుండి బయటికి పరుగులు తీశారు. మరోవైపు భారీగా ఎగిసిపడుతున్న మంటలు పక్కనే ఉన్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లోకి వ్యాపించాయి. టెంట్ హౌస్ పూర్తిగా దగ్ధమైనట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు సుమారు మూడు గంటలు శ్రమించాల్సి వచ్చింది. ఈ ప్రమాదంలో సుమారు 20 లక్షలు విలువైన టెంట్ సామాగ్రి పూర్తిగా కాలి బుడిదైంది.సంఘటన స్థలానికి చేరుకున్న నార్సింగి సీఐ శివ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు.అగ్నిప్రమాదులకు గల కారణాలు ఏవైనప్పటికీ ప్రాణాలు మాత్రం పోవడం ఆయా కుటుంబాలకు తీరని లోటునే మిగిల్చింది. ప్రమాదాలను నివారణ చేసింది అధికారులు ఎన్ని నియమాలను తీసుకొచ్చిన నామమాత్రంగా అమలు చేస్తున్నట్లు ఈ అగ్ని ప్రమాదాలు చెబుతున్నాయి. చిన్న నిర్లక్ష్యం కోట్ల రూపాయల విలువైన సంపదను దహించి వేసింది, వెలకట్టలేని ఆ ప్రాణాలు అగ్నికి ఆహుతి కుటుంబాలకు తీరని శ్లోకాన్ని మిగిల్చింది. ఇప్పటికైనా ఆయా నిర్వాహకులు ప్రమాద నివారణ చర్యలు చేపట్టితే భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చు. లేదంటే ప్రమాదాలను కొని తెచ్చుకున్న వారమవుతాం.అగ్నితో ఆటలాడటం కంటే నివారణతో చెక్ పెట్టడమే ఉత్తమమని ఇప్పటికైనా నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## శ్రీశైలక్షేత్ర పరిశోధన సమావేశాన్ని

# ఈఓ డి. పెద్దిరాజు సమీక్ష

**పాతాళగంగ పాతమెట్ల మార్గాన్ని మరమ్మతు చేసే విషయమై తగు నివేదికలు రూపొందించి అందజేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.**

**క్షేత్రంలో పర్యావరణ పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు.**






శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)శ్రీశైలక్షేత్ర పరిశోధన సంబంధిత అంశాలను సమావేశంలో కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు సమీక్షించారు.కాగా గత నెల 17వ తేదీన రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు మరియు దేవదాయశాఖా మాత్యులు శ్రీ కొట్టు సత్యనారాయణ అధ్యక్షతన పరిశోధనా మండలి సమావేశం జరిగింది. ఆ సమావేశంలో గౌరవముఖ్యమంత్రి దేవదాయశాఖామాత్యులు శ్రీశైల పరిశోధన సంబంధించి పలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ రోజు జరిగిన సమావేశంలో కార్యనిర్వహణాధికారి ఉపముఖ్యమంత్రి ఆదేశానుసారం చేపట్టబడిన ఆయా పనుల ప్రగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ తగు ఛాయాచిత్రాలతో శ్రీశైల ప్రాకారకుడ్యం విశేషాలను వివరించే గ్రంథముద్రణను వీలైనంత త్వరలో చేపట్టాలన్నారు. అదేవిధంగా సంస్కృతం, తెలుగు, కన్నడ, తమిళం, మరాఠి సాహిత్యాలలోని శ్రీశైలక్షేత్ర ప్రస్తావ అంశాలను తగు విధంగా పరిశోధన చేసే చర్యలను వెంటనే చేపట్టాలన్నారు. ఘంటామఠంలో లభ్యమైన తామ శాసనాలను తగు వ్యాఖ్యానంతో ప్రచురించ తలపెట్టిన గ్రంథముద్రణ పనులను కూడా జనవరి మాసంలోగా పూర్తి అయ్యేలాగున చర్యలు చేపట్టాలన్నారు.ఇంకా మాట్లాడుతూ కళావేదిక, మ్యూజియం, ఆధ్యాత్మిక గ్రంథాలయం, ఆర్టు గ్యాలరీ మొదలైన వాటి నిర్మాణాలకు స్థల పరిశీలన చేపట్టి, తగు అంచనాలను రూపొందించాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.అదేవిధంగా క్షేత్రంలో పర్యావరణ పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఉద్యాన మరియు పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. క్షేత్రపరిధిలో విస్తృతంగా మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించి తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు.ముఖ్యంగా శ్రీశైలక్షేత్రపరిధిలో గల అరుదైన వృక్ష జాతులను, ఔషధమొక్కలను గుర్తించాలని ఉద్యానవన విభాగాన్ని ఆదేశించారు. ఈ విషయమై వృక్షశాస్త్ర నిపుణుల, ఆయుర్వేద వైద్యుల అటవీశాఖ వారి సహాయ సహకారాలు అందించారన్నారు.అదేవిధంగా పాతాళగంగ పాతమెట్ల మార్గాన్ని మరమ్మతు చేసే విషయమై తగు నివేదికలు రూపొందించి అందజేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.సమావేశానంతరం ఏనుగుల చెరువుకట్ట ప్రాంతాన్ని కార్యనిర్వహణాధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి సుందరీకరణ పనుల ప్రతిపాదనను గురించి సంబంధిత అధికారులతో. చర్చించారు.కాగా భ్రమరాంబాసదన్ అతిథిగృహంలో జరిగిన సమావేశములో పరిశోధనా రంగంలో అనుభవం కలిగిన డా. వేదాంతం రాజగోపాల చక్రవర్తి, ఆలయ మరియు ధర్మప్రచారాల విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి ఐ.ఎన్.వి. మోహన్, శ్రీశైలప్రభ సంపాదకులు డా. సి. అనిల్ కుమార్, పర్యవేక్షకులు బి. శ్రీనివాసులు, దేవస్థానం సహాయ స్థపతి ఐ.యు.వి. జవహర్లాల్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ట్రాక్టర్ను సొంత పొలం పనులు వాడుకుంటున్నా రైకూర్ క్యాంప్ సర్పంచ్ శ్రీమతి నిర్మల రమేష్ శ్రీవారు రమేష్

### పంచాయితీ ట్రాక్టర్ లో సొంత పొలం కు సంబంధించిన ధాన్యం తరలిస్తున్నా వైనం



రుద్రూర్ (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా రుద్దూర్ మండలం రాయకుర్ క్యాంపు గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ శ్రీమతి నిర్మల రమేష్ శ్రీవారు రమేష్ గ్రామ పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్ తన సొంత పొలం పని విషయంలో వాడుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ రావు ఆరోపించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతి సంబంధించిన ట్రాక్టర్ తన సొంత పొలంలో ధాన్యం తరలింపు విషయంలో ఉపయోగించుకోవడం ఎంతవరకు సమంజసం అని గోపాల్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక రోజుల నుంచి తన సొంత పొలం పనుల విషయంలో ట్రాక్టర్ను రమేష్ వాడుకుంటున్నారని మండి పడ్డారు. గ్రామపంచాయతీ వాహనాన్ని తన సొంత పొలం విషయంలో వాడుకుంటున్న రమేష్ పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో పై స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# శ్రీశైల దేవస్థానం లో నవంబరు 14 నుంచి డిసెంబర్ 12 వరకు కార్తికమాసోత్సవాలు.

**రద్దీరోజులలో స్వామివార్ల స్పర్శదర్శనం నిలుపుదల చేసి అలంకార దర్శనానికి మాత్రమే అవకాశం.**
**సాధారణ రోజులలో నిర్దిష్టవేళలో నాలుగు విడుతలుగా స్వామివార్ల స్పర్శదర్శనానికి అవకాశం.**
**స్పర్శదర్శనం ఇతర ఆర్జిత సేవాటికెట్లు ఆన్లైన్లో అందుబాటు.**
**టికెట్ల లభ్యతను బట్టి గంట ముందు వరకు కూడా ఆన్లైన్లో పొందే అవకాశం.**

శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)నేడు నుండి కార్తీకమాసం ప్రారంభం కానున్నాయి. ఈ కార్తీకమాసోత్సవాల నిర్వహణకు వివిధ ఏర్పాట్లు చేయబడ్డాయి.

భక్తులకు వసతి, మంచినీటి సరఫరా, సౌకర్యవంతమైన దర్శనం, ప్రసాదాల విక్రయం, అన్నప్రసాదాల వితరణ, పారిశుద్ధ్యం, కార్తీకసోమవారాలలో లక్షదీపోత్సవం, పుష్కరిణి హారతి, నవంబరు 26న సాయంకాలం పౌర్ణమి ఘడియలలో పుణ్యనదీహారతి, జ్వాలాతోరణం మరియు లక్షదీపోత్సవం, పుష్కరిణి హారతి మొదలైన కార్యక్రమాలకు సంబంధించి పలు ఏర్పాట్లు చేయబడుతున్నాయి.

### దర్శన ఏర్పాట్లు:

కార్తీకమాస పర్వదినాలు మరియు సెలవు రోజులలో భక్తుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉంది. కావున భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు వీలుగా కార్తీకమాసమంతా కూడా గర్భాలయ అభిషేకాలు మరియు సామూహిక ఆర్జిత అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయబడ్డాయి.అదేవిధంగా కార్తీకమాస రద్దీరోజులలో అనగా శని, ఆది, సోమవారాలు మొదలైన రోజులు ( కార్తీకమాసం మొత్తం 13 రోజులు) స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేయబడింది.ఇక కార్తికమాస సాధారణ రోజులలో రోజుకు నాలుగు విడతలుగా స్పర్శదర్శనం కల్పించబడుతుంది. భక్తులు ఈ స్పర్శదర్శనం టికెట్లను ఆన్లైన్లో మాత్రమే పొందవలసివుంటుంది. ఇప్పటికే నవంబరు నెల టికెట్ల కోటాను దేవస్థానం వెబ్సైట్ నందు అందుబాటులో ఉంచడం జరిగింది.అదేవిధంగా డిసెంబరు నెల టికెట్ల కోటాను నవంబరు 25వ తేదీ నుంచి అందుబాటులో ఉంచడం జరుగుతుంది.టికెట్ల లభ్యతను బట్టి ప్రారంభ సమయానికి కంటే ఒక గంట ముందు వరకు కూడా భక్తులు ఆన్లైన్ ద్వారా టికెట్లను పొందే అవకాశం కల్పించబడింది. దేవస్థానం వెబ్సైట్ - '%ఌఌ.ంతీఱ-ఝఱశ్రీఝaవఝుర్ష్ఠుఝుఎ.శీతీస్త్ర%' ద్వారా ఆయా టికెట్లను ముందస్తుగా పొందవచ్చు. అదేవిధంగా గూగుల్ ప్లే స్టోరు నందు "శ్రీశైల దేవస్థానం" మొబైల్ యాప్ను డౌన్లోడ్ చేసుకొని కూడా టికెట్లను పొందవచ్చు.

### శీఘ్రదర్శనం- అతిశీఘ్రదర్శనం టికెట్లు:



రూ.150/-ల రుసుముతో గల శీఘ్రదర్శనం ( శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే) మరియు రూ.300/-ల రుసుముతో గల అతిశీఘ్రదర్శనం టికెట్లను ( శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే) ఆన్లైన్లో పాటు కరెంట్ బుకింగ్ ద్వారా కూడా పొందవచ్చు. ఈ టికెట్లలో 30శాతం టికెట్లు ఆన్లైన్లో ఇవ్వబడగా, తక్కిన 70 శాతం టికెట్లు కరెంట్ బుకింగ్ ద్వారా ఇవ్వబడుతున్నాయి.కార్తీకమాసంలో ఉచిత సర్వదర్శనం కూడా యథావిధిగా కొనసాగుతుంది.

### ఇతర ఆర్జితసేవలు:

అమ్మవారి కుంకుమార్చన, గణపతి హెూమం, రుద్రహెూమం, మహామృత్యుంజయ హెూమం, చండీహెూమం, శ్రీవల్లిదేవసేవా సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం, శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవం, మొదలైన ఆర్జితసేవలు యథావిధిగా కొనసాగించబడుతాయి.

### అన్నప్రసాదాల వితరణ :

భక్తులకు అన్నదాన భవనములో ఉదయం 10.30 నుండి అన్నప్రసాదాల వితరణ చేయబడుతాయి. సాయంత్రం. గం. 7.00 నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడుతుంది. క్యూకాంప్లెక్స్ లో దర్శనానికి వేచి ఉండే భక్తులకు మంచి నీరు, బిస్కెట్లు, అల్పాహారం అందజేయబడుతాయి.

### పాతాళగంగ వద్ద ఏర్పాట్లు

కార్తీకమాసములో భక్తులు పుణ్యస్నానాలకు ప్రాధాన్యత ఇస్తున్న కారణంగా పాతాళగంగ వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయి. పాతాళగంగవద్ద శౌచాలయాల నిర్వహణ, పారిశుద్ధ్యం నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగింది.

### కేశఖండనశాలలో ఏర్పాట్లు

భక్తులు తలనీలాలు సమర్పించుకునేందుకు కేశఖండనశాలలో ఆయా ఏర్పాట్లు చేయబడ్డాయి. ముఖ్యంగా భక్తుల రద్దీకనుగుణంగా కేశఖండనశాల వేళలను నిర్ధారించడం జరుగుతుంది.

### సూచిక బోర్డుల ఏర్పాట్లు :

భక్తులు సమాచారం తెలుసుకునేందుకు వీలుగా పలుచోట్ల మరిన్ని సూచికబోర్డులు ఏర్పాటు చేయబడ్డాయి.

# కారు గుర్తుకే ఓటు వెయ్యండని

### మూడు సార్లు చెప్పినా ఏనుగుల రవీందర్ రెడ్డి



సమావేశం ఎండింగ్లో కారు గుర్తుకే ఓటు వేయండి అని బల్ల గుద్ది చెప్పిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వర్ని (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తా ప్రాంగణంలో వివిధ పార్టీ నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ లోకి చేరటం జరిగింది. ఈ సందర్భంగా సమావేశ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రవీందర్ రెడ్డి సమావేశం సమయంలో కారు గుర్తుకే ఓటు వేయండి కారు గుర్తుకే ఓటు వేయండి కారు గుర్తుకే ఓటు వేయొద్దు అంటూ మూడు నుంచి నాలుగు సార్లు నినాదాలు చేయడంతో అందరూ ఆశ్చర్యపోయారు. మళ్లీ అనంతరం సమావేశ ప్రాంగణం మీద ఉన్నవారు వచ్చి చేతి గుర్తుకే అని చెప్పండి కారు గుర్తుకు వద్దు అని చెప్పండి అనడంతో అప్పుడు స్వారీ స్వారీ అని సమావేశ ప్రాంగణంలో తెలియజేశారు. టిఆర్ఎస్ పార్టీలో ఉండి కారు గుర్తుకే ఓటు వేయండని అలవాటు అయిపోయిందని చెప్పుకోవచ్చారు. కారు గుర్తుకే ఓటు వేయండి అని నినాదాలు చేయడంతో అందరూ ఆశ్చర్యపోయి నిర్ఘాంతగా ఉండిపోయారు.

## మోత మోగిన టపాసుల మోత..!!



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) దీపావళి వేడుకల సందర్భంగా మండల వ్యాప్తంగా బాణసంచా మోత మోగుతోంది. పిల్లలు, పెద్దలు టపాకాయలు కాలుస్తూ సంబరాలు చేసుకుంటున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం పటాకుల ధరలు భారీగా పెరిగినట్లు తెలుస్తోంది అయినా కానీ కొనుగోలుదారులతో బాణసంచా దుకాణాలు కిటకిటలాడాయి ప్రజలు బాణా సంచా కాల్చుతూ పండుగను చేసుకుంటున్నారు. దీపావళి అంటనే టపాసుల మోత దీంతో చిన్నారులు, పెద్దలు టపాసలు పేల్చుతూ ఆనందంగా దీపావళి జరుపుకుంటున్నారు. టపాసుల రేట్లు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు అంటున్నారు. జాగ్రత్తలు పాటిస్తూ పండుగను చేసుకుంటున్నారు. ఈ సారి దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి.

## అడుగడుగునా జన ప్రభంజనం..!

**- రాందాస్ పై గ్రామ గ్రామాన ఉప్పొంగిన అభిమానం.**

**- రాందాస్ తో నడక కలుపుతున్న రైతులు యువకులు.**



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) జననేత వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్ పై అడుగడుగునా అభిమానం ఉప్పొంగుతోంది. రాందాస్ నాయక్ గెలుపు కోసం గడపగడపకు కార్యక్రమంలో పల్లె పల్లెనా విశేష స్పందన లభిస్తుంది. రాందాస్ నాయక్ ఆదివారం పల్లె పల్లెకు



తిరుగుతూ తమ పార్టీకి ఓటు వేసి తమను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మేని ఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్ స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం రాందాస్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఎన్నోసమ స్యలతో సతమవుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎక్కడుందో వారికే తెలియాలని విమర్శించారు. నిరుపేద పక్షాన కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందన్నారు ఈ ప్రచారంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులను పార్టీ కండువాకప్పి ఆహ్వానిస్తున్నారు. కాంగ్రెస్ అంటే పేదల పార్టీ అని, నిరుపేదల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవే శపెడుతుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బొర్రా రాజశేఖర్, సొసైటీ చైర్మన్ లేళ్ళ వెంకటరెడ్డి, అల్లాడి నరసింహారావు, సీనియర్ నాయకులు కాళ్లూరి వెంకటేశ్వరరావు, బొడ్డు కృష్ణయ్య, మరియు ముఖ్య నాయకులు అభిమానులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## సునీత రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన మున్నూరు కాపు సంఘం సభ్యులు



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) వెల్దుర్తి మండలం లోని బిఆర్ఎస్ పార్టీ నర్సాపూర్ అభ్యర్థి వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సునిత లక్ష్మారెడ్డి , ఎమ్మెల్యే మదన్ రెడ్డి , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సునీత లక్ష్మారెడ్డి కి పూర్తి మద్దతు మున్నూరు కాపు సంఘ సభ్యులు అందరం కలిసి భారీ మెజార్టీ గెలిపించుకుంటామని వారు ఆశ వ్యక్తం చేశారు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ప్రజలే గెలిపిస్తారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జంగిటి కిష్టయ్య, గడ్డం వీరయ్య, లింగంపేట్ మల్లయ్య, ఆయిలి అశోక్, షేకులు, మహేందర్, నరేందర్, ఆంజనేయులు, నర్సింలు, శీను, ఏసు, జైపాల్, జంగిటి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## రేణుక మాత ఆశీస్సులతో విజయం సాధిస్తాం

**బిఆర్ఎస్ అభ్యర్థి సునీతా రెడ్డి**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మాత రేణుక ఎల్లమ్మ దేవి ఆశీస్సులతో ఈ ఎన్నికలలో విజయం సాధిస్తామని నర్సాపూర్ బి ఆర్ ఎస్ అభ్యర్థి వాకిట సునీతా లక్ష్మారెడ్డి దిమా వ్యక్తం చేశారు.సోమవారం మండల కేంద్రం కొల్చారం లోని రేణుకా ఎల్లమ్మ దేవీ ఆలయం లో ప్రత్యేక పూజలు చేసి మాతా ఆశీస్సులు తీసుకున్నారు. అభ్యర్థి సునీతా రెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి లను సర్పంచ్ ఉమా రాజగౌడ్, ఎంపీటీసీ అరుణ కృష్ణ గౌడ్ లు శాలువాలతో ఘనంగా సన్మానించారు.వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్, ఎంపీపీ మంజుల కాశినాథ్, జడ్పీటీసీ మేఘమాల సంతోష్,సర్పంచ్ సుజాత రమేష్,ముత్యం ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఎండుగుల కృష్ణ,మండల గౌడ సంఘం అధ్యక్షులు వెంకట్ గౌడ్ ( గజినీ ),ప్రభాకర్,సంతోష్ రావ్,దుర్గ ప్రసాద్ గౌడ్, పి ఏ సీ ఎస్ చైర్మన్ నాగురి మనోహర్, చిన్న రాములు, భాస్కర్,మహమ్మద్,యాదగిరి,

# కొల్చారం మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం..!!

**కిష్టాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు**

**నర్సాపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే మదన్ రెడ్డి..!!**





మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నర్సాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగాసునీతలక్ష్మారెడ్డి .ఎమ్మెల్యే మదన్ రెడ్డి. తో కలిసి సోమవారం నాడు పలు గ్రామాలలో రాంపూర్, కిష్టాపూర్, కొల్చారం , వరిగుంతం, సీతారం తండా, సంగాయపేట, సంగారెడ్డి తాండ, చిన్న గణపురం గ్రామంలో జోరుగా ప్రచారాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా కిష్టాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ గోదావరి ఆధ్వర్యంలో నర్సాపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే మదన్ రెడ్డికి బోనాలతో డప్పు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు తదుపరి గ్రామ సర్పంచ్ గోదావరి ఆధ్వర్యంలో ముదిరాజ్ యువ నాయకులు సుమారుగా 20 మంది ఎమ్మెల్యే మదన్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీల్లోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొల్చారం మండల ప్రజలు అలోచించి ఓటు వేస్తే నర్సాపూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుదని పేర్కొన్నారు కాంగ్రెస్, బిజెపి చెప్పే మాయమాటలు విని మోసపోవద్దని, 11 సార్లు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏమి అభివృద్ధి చేసిందని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ 10 ఏళ్ళ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిదని వివరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం వివిధ పథకాల ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రైతులకు పంటల సాగుకు 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. రైతు భీమా, రైతు బంధు పథకాలను ప్రవేశ పెట్టింట్లు చెప్పారు. కల్యాణలక్షి పథకం కింద అడబిడ్డల పెళ్లి కోసం రూ. 1, 00,116 అందచేస్తున్నామని, అధికారంలోకి వస్తే మరింత పెచ్చుకొనున్నామని తెలిపారు. సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు రూ. 3,000 పింఛన్ ఇవ్వనున్నాట్లు పేర్కొన్నారు. ఇవే కాకుండా మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ దేనని పేర్కొన్నారు ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి కేవలం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలో ముందుకు పోతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని వారు తెలిపారు. కార్యక్రమంలో కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌరీ శంకర్ , జడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ , ఎంపీపీ మంజుల కాశీనాథ్ , బిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు , డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ , మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు రవితేజ రెడ్డి, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీపీ అల్లు మల్లారెడ్డి సర్పంచులు మంజుల సత్యనారాయణ గౌడ్, మన్నె శ్రీనివాస్ మోతి పాండు, కర్రే లక్ష్మయ్య, నెల్లికిష్టయ్య గడ్డమీది నాగరాణి నర్సింలు చలం లక్ష్మీ యాదగిరి గోదావరి ఉమా రాజా గౌడ్ ఎంపీటీసీలు ఉదయ వేమారెడ్డి, భాగ్యలక్ష్మి సిద్ధిరాములు ఎల్లేశం, అరుణ కృష్ణ గౌడ్ ఏడుపాయల డైరెక్టర్లు కొమ్ముల యాద గౌడ్ బాగా రెడ్డి బిఆర్ఎస్ నాయకులు నాయిని వెంకట్ గౌడ్, ఆయా గ్రామాల బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు లింగంపల్లి మల్లేశం, రాజా గౌడ్, మల్లేశం, దుర్గాప్రసాద్ గౌడ్ , టిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు కొమ్ముల సురేష్ గౌడ్ , ఉపాధ్యక్షులు శ్రీకాంత్, కొల్చారం మండలం సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరే రవీందర్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల దొంగ మాటలు నమ్మి మోసపోకండి..!!

**ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ కే ఓటెయ్యండి**

**నర్సాపూర్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి**





మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి పలు గ్రామాలలో దుంపలకుంట చౌరస్తా, ఎనగండ్ల వై మందాపూర్ కోనాపూర్ పైతర తుక్కాపూర్ రంగంపేట్ గ్రామాలలో అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు గ్రామాలలో చూస్తే ఉండటానికి సరైన ఇల్లు లేక పూరి గుడిసెల పైన కవర్లు కట్టుకుని జీవించే స్థితిలో ప్రజలు ఉన్నారంటే మరి ఇన్నేళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరిట ప్రజలను మోసం చేసిందని రుణమాఫీ విషయంలో రైతులు అయోమయానికి గురయ్యారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సమస్యలన్నిటికీ చరమగీతం పడతామని అన్నారు మరి ఆనాడు సునీత లక్ష్మారెడ్డి స్వార్థం కోసం కాంగ్రెస్ పార్టీని విడిచి బిఆర్ఎస్ పార్టీలో చేరినప్పుడు నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరపున నేనున్నానని ప్రతి కార్యకర్తకు అండగా నిలిచి ప్రజల కష్టసుఖాలు నా వంతు సహకారాన్ని అందించానని మరి ఈరోజు కొందరు నాయకులు నాపై బిఆర్ఎస్ పార్టీ కోవర్ట్ అని అసత్య ప్రచారాలు చేస్తున్నారని అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ అంటే నా ఎజెండా ఎవరెన్ని నాపైన అసత్య ప్రచారాలు చేసిన ఒరిగేదేమీ లేదని నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల్లో మంచికి చెడుకు ప్రజల్లో భాగస్వామినైనానని ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్టానం ప్రజల అవసరాల దృష్టిలో పెట్టుకొని ఆరు గ్యారెంటీ స్కీములను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ పైన ప్రజలు పూర్తిగా వ్యతిరేకతతో ఉన్నారని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తధ్యమని నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారుఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్. కౌడిపల్లి డివిజన్ బ్లాక్ కాంగ్రెస్స్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సాయి రెడ్డి సుహాసిని. రెడ్డి శేఖర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి. నర్సాపూర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రియాజ్ అలీ. ఎస్సీ సెల్ మెదక్ జిల్లా కార్యదర్శి మారెల్లి అనిల్ మాదాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంజగౌడ్. సంగాయిపేట మాజీ సర్పంచ్ బాద్య నాయక్. బీసీ సెల్ మండల నాయకులు అగం గౌడ్ రవీందర్ గౌడ్. బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండి మల్లేశం. మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ అక్రం. పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ జనార్ధన్ రెడ్డి. రంగంపేట్ సహకార సంఘం డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి. నాయకులు మన్నె కిష్టయ్య రవితేజ సంగాపురం మధుసూదన్ రెడ్డి అశోక్ మల్లేష్ నాటి సత్యం సిద్ధిరాములు ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలే బిఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష

**- ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ**

**- గోపనపల్లి,ఎన్టీఆర్ నగర్, ప్రచారంలో**

**పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీ**



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్షా అని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అభ్యర్థి అరేకపూడి గాంధీ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లిలోని ఎన్టీఆర్ నగర్ నల్ల పోచమ్మ దేవాలయంలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఇతర పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్టీఆర్ నగర్ తాజ్ నగర్ లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ మేరకు అభ్యర్థి గాంధీకి అపూర్వ స్వాగతం పలుకుతూ మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ ల సహకారంతో గడిచిన తొమ్మిదిన్నరైన కాలంలో రూ.9,వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. ఎన్నికల్లో విజయం లక్ష్యంగా ప్రచారంలో దూసుకెళ్తున్నామని



బిఆర్ఎస్ పార్టీకి ప్రభుత్వ సంక్షేమ పథకాలు గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.సబ్బండ వర్గాల అభ్యున్నతికి తోడ్పడే విధంగా తమ మేనిఫెస్టో ఉందని అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ గణేష్ ముదిరాజ్, డివిజన్ ప్రెసిడెంట్ రాజు నాయక్, మాజీ ప్రెసిడెంట్ చెన్నంరాజు ముదిరాజ్, సత్యనారాయణ రెడ్డి, అనిల్, విజయభాస్కర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,రేణుక,రాజేశ్వరి, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు ప్రతి ఇంటికి వెలుగులు

**- క్రిస్టియన్ మైనారిటీ ఆత్మీయ సమ్మేళనంలో**

**కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్**



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు తెలంగాణ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకొస్తుందని ఆ పార్టీ అభ్యర్థికి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం మియాపూర్ లోని సీతారాం హెూటల్ లో జరిగిన క్రిస్టియన్ మైనారిటీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తనకు మద్దతు తెలుపుతూ తన విజయం కోసం మద్దతుగా నిలిచిన క్రిస్టియన్ మైనారిటీల సమ్మేళనాన్ని నన్ను ఆహ్వానించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. క్రిస్టియన్ మైనారిటీలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి అభ్యున్నతికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి జైశ్వర్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి చేరేలా తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. దానికి మీ ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు కావాలని తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునే సమయం ఇదేనని ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి భారీ మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మ హత్య..!

జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) మండలపరిధిలోని వీరభద్రపురం గ్రామానికి చెందిన చందా రమేష్ (32) గత పది సంవత్సరాల క్రితం అనంతారం గ్రామానికి చెందిన నిరోషాను ప్రేమ వివాహం చేసుకున్నాడు. దంపతులు ఇద్దరు కొన్ని సంవత్సరాలు సజావుగా కాపురం చేసినారు వీరికి ఇద్దరు పిల్లలు సంతానముగా కలరు. అనుకోకుండా రమేష్ మద్యానికి బానిసై భార్యాపిల్లలను పట్టించుకోకుండా తిరుగుతూ భార్యను ఇబ్బందులకు గురిచేస్తుండగా గత ఐదు సంవత్సరాల క్రితం భార్య తన పుట్టింటికి వెళ్లి తల్లిదండ్రుల వద్ద నివాసం ఉంటుంది. రమేష్ భార్య పిల్లలు లేని జీవితం తనకొద్దు, చచ్చిపోతా అంటూ ఆవేదన వ్యక్తం చేయగా, తల్లిదండ్రులు, మద్య%శీ% మానేసి పద్ధతిగా ఉండు అన్ని సర్దుకుంటాయిలే అని ధైర్యం చెబుతుండేవారు. ఈ క్రమంలో 12-11-23 రాత్రి సుమారు 8 గంటల సమయంలో రమేష్ వీరభద్రపురం గ్రామ శివారు గల వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని కుటుంబ సభ్యులకు సమాచారం రాగా, వెంటనే కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అపస్మారక స్థితిలో పడి ఉన్నా రమేష్ ని అంబులెన్స్ ద్వారా జూలూరుపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా, డాక్టర్లు పరీక్షించి పరిస్థితి విషమంగా ఉందని వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించినారని డాక్టర్ సూచన మేరకు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళుతుండగా, మార్గమధ్యలో సాయిరాం తండా గ్రామం వద్దకు వెళ్లేసరికి సుమారు రాత్రి 11గంటల సమయంలో తన కుమారుడు మృతి చెందాడని, తన కుమారుడు మృతి పై తనకు ఎలాంటి అనుమానం లేదని, మృతుడి తండ్రి చందా లక్ష్మీనారాయణ ఫిర్యాదు ఇవ్వగా జూలూరుపాడు ఏఎస్ఐ తిరుపతిరావు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు

# ఓటు వేద్దాం ప్రగతి సాధిద్దాం

**-హోప్ పౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార్**

**- ఓటుహక్కు ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఆయుధం**

**- ఓటును వినియోగించుకుందాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం**






శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) ప్రజాస్వామ్య వ్యవస్థలో భారతరాజ్యంగం మనకు కల్పించిన హక్కు ఓటు అని హోప్ పౌండేషన్ చైర్మన్ కొండా విజయ్కుమార్ తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును సద్వినియోగం చేసుకుని, ఒక మంచి అభ్యర్థిని ఎన్నుకున్నట్లైతే ప్రజాస్వామ్యానికి మనం ఎంతో మేలు చేసినవారమౌతామని హోప్ చైర్మన్ కొండ విజయ్కుమార్ వివరించారు. సోమవారం ఓటరు అవగాహణ కార్యక్రమంలో భాగంగా చందానగర్ లోని హెూప్ ఫౌండేషన్ కార్యాలయం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కరపత్రాన్ని హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్కుమార్ తోపాటు పలువురు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు హజరై విడుదల చేశారు. అనంతరం హెూప్ పౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యంగం మనకు కల్పించిన ఓటుహక్కు పై ప్రజల్లో అవగాహణ కల్పించేందుకు హెూప్ పౌండేషన్ ఆద్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రస్తుతం 7 లక్షలకు పైగా ఓట్లు ఉన్నాయని, గతంలో జరిగిన ఎన్నికలను పరిశీలిస్తే ఇప్పటివరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో యాబై శాతానికి మించి ఓటరు శాతం పెరగకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక శాతం ఓట్లు కలిగిన నియోజకవర్గంగా శేరిలింగంపల్లి ఓటు శాతం సద్వినియోగం చేసుకునే విషయంలో మాత్రం వెనుకబడి ఉందని అన్నారు. దీనికి వివిధ కరణాలు ఉండవచ్చు గాని, నా వంతుగా హెూప్ ఫౌండేషన్ ఆద్వర్యంలో ప్రజల్లో కొంత అవగాహణ కల్పించేందుకు ముందుకురావడం జరిగిందని తెలిపారు. ఈ మంచి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి అవగాహణ కల్పించేందుకు స్వచ్ఛంధ సంస్థలవారు పత్రికా సోదరులు, మీడియా మిత్రులు మనవంతుగా ఓటు హక్కు వినియోగించుకునే అంశంపై ప్రజలకు అవగాహణ కల్పించేందుకు కృషి చేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ తడిబోయిన రామస్వామి యాదవ్, హెూ

## ప్రచారంలో దూసుకుపోతున్న

## శేరిలింగంపల్లి బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్





శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు ఆల్విన్ కాలనీ డివిజన్ లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తూ ఈసారి భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తేవాలని ఆల్విన్ కాలనీ ఫేస్1 ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బిజెపి అభ్యర్థి రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ మరొకసారి మోడీ సర్కార్, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీనీ గెలిపించినట్లయితే అభివృద్ధి కోసం నిధులు వేగంగా వస్తాయని తెలుపుతూ నియోజవర్గంలో బీఆర్ఎస్ పార్టీని, కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని భారతీయ జనతా పార్టీ గెలుపు తథ్యం అని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రావు, కమలాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సింహచారి, వెంకటస్వామి రెడ్డి, యాదవ రెడ్డి, రాయల్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో కి చేరికలు

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే శ్రీధర్ బాబు




మంథని( ప్రశ్న న్యూస్ ) సోమవారం రోజు మంథని నియోజకవర్గం మంథని మండల బెస్త పల్లి గ్రామానికి చెందిన , 20 మంది బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిక. వారికి కండువాకప్పి పార్టీ లోకి ఆహ్వానించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు 6 గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై తెలంగాణ ఇచ్చిన సోని అమ్మ మాటలకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలియపరిచినారు మంథని ఎమ్మెల్యే వారిని సాదరంగా ఆహ్వానించినారు ఎమ్మెల్యేకి బెస్ట్ పల్లె వాస్తవ్యులు కృతజ్ఞతలు తెలియజేసినారు

# మంథనిలో దూసుకెళ్తున్న కారు

# రోజురోజుకు పెరుగుతున్న గులాబీ దళం

**బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధు**




మంథని( ప్రశ్నన్యూస్ ) మంథని నియోజకవర్గం లోని స్వర్ణపల్లి,గుండారం, అడవి సోమనపల్లి, చిన్న ఒదాల గ్రామాలకు చెందిన పలువురు పెద్దఎత్తున 200 మంది భీఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది పుట్ట మధు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్న నేతలుమంథని గడ్డపై గులాబీ జెండా ఎగురడం ఖాయము 2014 అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో కారు జోరు రోజు రోజుకు పెరిగి వార్ వన్ సైడ్‌లా కన్పిస్తోంది. మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి నిత్యం బారీగా చేరికలు జరుగుతూనే ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన తాజా, మాజీ ప్రజాప్రతినిదులు గులాబీగూటికి చేరుతున్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖామయని సర్వేలన్నీ చెప్తున్న క్రమంలో చేరికల పర్వం జోరుగా సాగుతోంది. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అభ్యర్థత్వాన్ని బలపరుస్తూ ఆయన గెలుపే లక్ష్యంగా వందల సంఖ్యలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు గులాబీ దళంలో చేరుతున్నారు. మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాలతో పాటు తూర్పు మండలాల్లో కారు దూసుకెళ్తుంటే హస్తం బేజారవుతోందని విశ్లేషకులు చెబుతున్నారు.

## పండగను పక్కనపెట్టి ప్రచారంలో

## దూసుకుపోతున్న గజ్జల నగేష్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కంటోన్మెంట్ నియోజకవర్గంలో కారు ప్రచార హెూరు సాగుతోంది. దీపావళి పండుగ ను పక్కన పెట్టి బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నగేష్ స్థానిక నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితను గెలిపించాలని ప్రజలకు విన్నవించారు. స్థానిక ఐదో వార్డు వాల్మీకి నగర్ దుర్గయ్య గార్డెన్ బస్తి లో గడపగడపకు తిరుగుతూ టిఆర్ఎస్ మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ తెలంగాణ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అడిగారు. పండగ సందర్భంగా ప్రజలందరికీ, స్థానిక బస్తీ వాసులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ నాయకులు నరేష్ గౌడ్ శ్రీనివాస్ వేణుగోపాల్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోడు ఉల్లంఘనలుదృష్టికి వస్తే

## అధికారులకు ఫిర్యాదు చేయాలి



జగిత్యాల(ప్రశ్న న్యూస్) అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మల్యాల,కోడిమ్యాల పోలీస్ స్టేషన్ లో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించడాని కి వచ్చిన కరీంనగర్ జిల్లా పోలీస్ అబ్జర్వర్ సతీష్ గణేష్ ఐపీఎస్ అడిషనల్ డీజీపీ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం తెలిపి పుష్పగుచ్ఛం అందించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఈ సందర్భంగా జిల్లా ఎస్పి చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాటు, బార్డర్ చెక్ పోస్ట్ లలో వాహనాల తనిఖీలు, అక్రమంగా రవాణా చేస్తున్న నగదు, విలువైన వస్తువులు, మద్యం మొదలగు వాటి స్వాధీనం, సమస్యాత్మక ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యల గురించి, పాత నేరస్తులను, ఎన్నికల సమయంలో గొడవలను సృష్టించిన వారిని మరియు శాంతి భద్రతలకు విగాదం కలిగిస్తారు అనే అనుమానం ఉన్న వ్యక్తులని గుర్తించి ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా బైండోవర్ చేయడం జరిగిందని ఎస్పీ పోలీస్ అబ్జర్వర్ వివరించారు. పారదర్శక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు ఉన్న, ఎన్నికలకు సంబంధించిన ఉల్లంఘనలు ఏమైనా ఉన్నట్లైతే తమకి దృష్టికి కి తీసుకోని రావాలని పోలీస్ అబ్జర్వర్ ప్రజలకు సూచించారు. ఈ యొక్క సమావేశం లో డిఎస్పి వెంకటస్వామి, మల్యాల సి.ఐ కోటేశ్వర రావు, ఎస్సై లు అశోక్ వెంకట్రావు పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గంమహా ముత్తరం

# మండలంలో శ్రీధర్ బాబు పర్యటన

**కాంగ్రెస్ మాట ఇస్తే చేస్తుంది**



మంథని (ప్రశ్న న్యూస్ )ఇందిరమ్మ రాజ్యం రావాలి పేదవాడు బాగుపడాలి ఇది కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతంకాంగ్రెస్ మ్యానిఫెస్టో తో రైతులు, యువకులు, మహిళలు, నిరుపేదలకు లబ్ది చేకూర్చేలా రూపొందించాంలిఆరు గ్యారెంటి పథకాలతో పేదవారికి అండగా కాంగ్రెస్ పార్టీ-కాంగ్రెస్ గెలిచిన వెంటనే 2 లక్షల రుణమాఫీకాంగ్రెస్ వచ్చిన వెంటనే అర్హులకు రేషన్ కార్డులు -అధికారం లోకి రాగానే నియోజకవర్గం లో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు యామన్ పల్లి లో కార్నర్ మీటింగ్ లోఎమ్మెల్యే శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీనే అని రాష్ట్ర ఆడపడుచులు పడుతున్న బాధలను చూసి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను ఇంటింటికి చేరవేస్తామని తెలిపారు. కాంగ్రెస్ అధికారం లోకి రాగానే అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఇస్తాంతెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలు, మహాలక్ష్మి పథకం మహిళలకు ప్రతి నెల 2,500, 500రూ ల కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసాగా 2 లక్షల రుణమాఫీ ప్రతి ఏటా రైతులకు కౌలు రైతులకు ఏకరానికి 15,000రూ వ్యవసాయ కూలీలకు 12,000రూ,వరి పంటకు 500రూ బోనస్ గృహ జ్యోతి క్రింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, 5 లక్షలు, ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలం,యువ వికాసం క్రింద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ వృద్ధులకు వితంతులకు 4000 నెలవారీ పింఛన్,10 లక్షలు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగులకు ప్రతినెల 4 వేల నిరుద్యోగ భృతి కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఈ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. -అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ మాట ఇస్తే చేస్తుందని అన్నారు. చిన్న కాలేశ్వరన్ని చిన్న చూపు చూస్తున్నారు అని-కాంగ్రెస్ ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన చిన్న కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చి రైతాంగాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.-రైతులకు మెరుగైన కరెంటు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ కి ఉంది-రైతులకు ఉచితంగా విద్యుత్తును కాంగ్రెస్ ప్రభుత్వమే అందించిందనీ అన్నారు.-కరెంటు సమస్యలు రాకూడదని భావించి జైపూర్ విద్యుత్ ప్లాంట్తో పాటు భూపాలపల్లి థర్మల్ పవర్ స్టేషన్ విభజన చట్టంలో క్రిటికల్ అలీ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని శ్రీధర్ బాబు అన్నారు. పదేళ్లపాటు అధికారములో ఉన్న కేసీఆర్ చెప్పుకోవడానికి పథకాలు తదితరులు ఏమీ లేక కాంగ్రెస్ పార్టీపై విష ప్రచారం చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహ ముత్తరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనం మా వైపు రేపు గెలిచేది

## జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) నియోజకవర్గంలో అభివృద్ధి చేశాను అని చెప్పుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే కృష్ణారావు పాదయాత్ర చేయాల్సిన అవసరం ఎందుకు ఉంది అని చెప్పేసి బిజెపి జనసేన బలపరిచిన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ సూటిగా ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో ప్రభుత్వ భూములను దోచుకున్నారని ఈ సందర్భంగా ఆరోపించారు. తొమ్మిది ఏళ్లపాటు ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. నిజంగాఅభివృద్ధి తారకమంత్రం జపించే ఎమ్మెల్యే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక బోయిన్ పల్లి డివిజన్ లో రోడ్లు ఏ విధంగా ఉన్నాయో ఎలా తవ్వి పక్కన పడేసారో.. ఇదేనా అభివృద్ధి అని నిలదీశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందారని, డబల్ బెడ్ రూములు ఎన్ని ఇచ్చారో, ఎన్ని వేల మంది అప్లికేషన్లు చేశారో ఒకసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాదయాత్రలో భాగంగా బోయినపల్లి డివిజన్ లోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ఆయనకు పలువురు స్థానిక సమస్యలను తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు.. ప్రచారంలో నాయకులు పన్నాల హరీష్ రెడ్డి,పప్పు పటేల్, రాజు గౌడ్, సంతోష్ గౌడ్,జగదీష్,జనసేన పార్టీ నాయకులు, స్థానిక నేతలు,పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## ధర్పల్లి ముదిరాజ్ కులస్తులు బీఆర్ఎస్ లో చేరిక

**ధర్పల్లి మండలానికి చెందిన13 గ్రామాల ముదిరాజ్ కులస్తులు 100 మంది బి ఆర్ఎస్ లో చేరిక**



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలోనీ ముదిరాజ్ సంఘం లో సమావేశం జరిగింది. తెలంగాణలో సాధారణ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో అభ్యర్థులు ఓటర్లను సమైక్యం చేసుకుంటూ వారి ప్రచారం సాగిస్తున్నారు. అందులో భాగంగా ధర్పల్లి మండలం నుండి 13 గ్రామాల కు చెందిన 100 మంది బీఆర్ఎస్ లో చేరారు. ఇందులో ధర్పల్లి జెడ్పిటిసి ముఖ్య అతిథిగా వచ్చి ముదిరాజ్ సంఘం కి చెందిన 100 మందికి టిఆర్ఎస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం అంటే మాకు ఎంతో విలువైంది వారికి ఏ విషయమైనా సహకరిస్తాం మా ఎమ్మెల్యే కూడా సహకరిస్తారు. మీరు ఒకటి మాకు ఇది కావాలని అడగండి మేము గవర్నమెంట్ నుంచి సాంక్షన్ చేయించి నిధులు మంజూరు చేయిస్తాం నేను ధర్పల్లి జెడ్పిటిసిగా ఉన్న కాబట్టి మీకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల అధ్యక్షుడు రఘురాం మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం నుంచి ఒక్కసారి మాట ఇస్తే తప్పమని కచ్చితంగా మేము టిఆర్ఎస్ కు ఓటేసి గోవన్నను ఘన విజయం సాధించేలాగా తోడ్పడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి ముదిరాజ్ మండల అధ్యక్షుడు రఘురాం, కార్యదర్శి సుభాష్,అధికార ప్రతినిధి చేగంటి భూమయ్య, సంతోష్, గోలెం గంగాదాస్, దుబ్బాక శ్రీనివాస్, లోక్కిడి రాములు, భూమన్న,కుప్ప గంగాధర్, సుంచ బాలు,తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఎన్నికల్లో ఆంధ్ర పార్టీల హడావుడి

ప్రయత్నాలు చేస్తుంది. 2019 ఎన్నికల్లో ఏపీలో వైసీపీ అధికారంలోకి రావడానికి కేసీఆర్ సహకారం అందించడంతో , ఇప్పుడు ఆ రుణాన్ని తీర్చుకునేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. అందుకే తెలంగాణలోని వైసీపీ మద్దతుదారులు అంతా అధికార పార్టీ బీఆర్ఎస్ ను గెలిపించే విధంగా ప్రయత్నించాలని ఇప్పటికే కొంతమంది వైసీపీ నాయకుల ద్వారా కీలక ఆదేశాలు రావడంతో ప్రయత్నాలు మొదలు పెట్టింది. తెలంగాణలో తాము మద్దతు ఇచ్చే పార్టీ గెలిచి అధికారంలోకి వస్తే రానున్న రోజుల్లో తమకు మేలు జరుగుతుంది అని ఆయా పార్టీలు భావిస్తున్నట్లు సమాచారం.

# కాంగ్రెస్ వస్తే రైతు బంధు బంద్ చేయబోం

ఎటువంటి అభివృద్ధి చేయకుండా.. మన ప్రాంతాన్ని పాడు చేశారని ధ్వజమెత్తారు. దౌల్తాబాద్‌లో ఇక్కడ కట్టిన బడి, గుడి, తాగునీరు అన్నీ తాను తీసుకొచ్చినవేనని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. మహిళలకు ప్రతి నెలా రూ.2500 ఇస్తామన్నారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలని రేవంత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. చేయూత పేరుతో వృద్ధులకు, వికలాంగులకు, చేనేత కార్మికులకు, బీడీ కార్మికులకు, ఒంటరి మహిళలకు అర్హులైన వారికి నెలకు రూ.4000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు. రైతు భరోసా ద్వారా రైతులకు, కౌలు రైతులకు ప్రతీ ఏటా ఎకరాకు రూ.15వేలు అందిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతు కూలీలకు ప్రతీ ఏటా రూ.12 వేలు ఇస్తామన్నారు. పంట పండించే రైతులకు మద్దతు ధరకు అదనంగా మరో రూ.500 బోనస్ కింద కలిపి చెల్లిస్తామన్నారు. ఇల్లు లేని పేదలు ఇల్లు కట్టుకునేందుకు రూ.5లక్షలు అందిస్తామని చెప్పారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. అలాగే చేయూత పథకం ద్వారా రూ.4 వేలు పెన్షన్ అందిస్తామని చెప్పారు.కాంగ్రెస్ వస్తే రైతు బంధు బంద్ చేస్తామని, కేసీఆర్ మతిలేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. రైతుల కష్టాలు తెలుసని, రైతుబంధు తామెందుకు బంద్ చేస్తామని ప్రశ్నించారు. నరేందర్రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక ఇసుక దందా, ట్రాక్టర్లపై కమిషన్లు తీసుకుంటున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో నారాయణపేట- కొడంగల్ ప్రాజెక్టుకు అనుమతులు తీసుకోస్తే నిర్మించకుండా వదిలేశారని విమర్శించారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పూర్తి కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు, రైల్వే లైన్, డిగ్రీ కాలేజ్ ఏవి తీసుకురాలేదని దుయ్యబట్టారు. మద్దూరులో తాగునీటి సమస్య వల్ల ఈ ఊరికి పిల్లనిచ్చే వాళ్లు కాదని తన హయాంలోనే కోయిల్ సాగర్ నుంచి నీటి వసతి కల్పించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మద్దూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, 100 పడకల హాస్పిటల్, స్టేడియం నిర్మిస్తామన్నారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతలను రెండేళ్లలో పూర్తి చేసి ఈ ప్రాంతానికి నీళ్లు తెచ్చే బాధ్యత కాంగ్రెస్దని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ డబుల్బెడ్ రూం ఇళ్లు ఇస్తానని చెప్పి మోసం చేశారని దుయ్యబట్టారు. తాను మాత్రం పంజాగుట్టలో రూ. 2000కోట్లతో ఇంద్రభవనం నిర్మించుకున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో ఇల్లులేని వారికి ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు ఆర్థిక సాయం చేస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆడపిల్లల పెళ్లికి రూ. లక్షతో పాటు తులం బంగారం ఇస్తామన్నారు.

# 11 అంశాలతో టీడీపీ-జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టో

నిలవాలని నిర్ణయించారు. మేనిఫెస్టోపై చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఫొటోలు ఉంటాయని.. సౌభాగ్యపథం అనే పథకాన్ని జనసేన ప్రతిపాదించిందని టీడీపీ నేత యనమల తెలిపారు. సౌభాగ్య పథం అనేది జనసేన షణ్ముఖ వ్యూహంలో భాగం. తెలంగాణలో దళిత బంధు కింద దళితులకు రూ.10 లక్షలు ఆర్థిక సాయం చేస్తున్న తరహాలోనే సౌభాగ్య పథం కింద యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం కోసం ఏటా నియోజకవర్గానికి 500 మంది చొప్పున ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేయాలనేది ఈ పథకం ఉద్దేశం. ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే ఈ పథకం కింద లబ్ధి పొందిన వ్యక్తి మరికొందరికి ఉపాధి కల్పించాలి. దీని వల్ల ఐదేళ్లలో యువత పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతారని, ఉపాధి అవకాశాలు పెరగడం వల్ల వలసలను కట్టడి చేయొచ్చని జనసేన భావిస్తోంది.

# 27 నుంచి రాష్ట్రంలో సమగ్ర కుల గణన

సాగుతుంది. ఈ కార్యక్రమాన్ని సమర్థంగా పూర్తి చేసేందుకు ప్రాంతీయ స్థాయిలోనే సన్నాహక సమావేశాలను నిర్వహించబోతుంది. బీసీ సంక్షేమ శాఖ పర్యవేక్షణలో ఈ గణన జరగనుంది. జిల్లా స్థాయిలో 15, 16 తేదీల్లోనూ ప్రాంతీయ స్థాయిలో 17 నుంచి 24 వరకు రాజమహేంద్రవరం, కర్నూలు, విశాఖ, విజయవాడ, తిరుపతిలో సదస్సులు నిర్వహించనుంది. 6 నెలల వ్యవధిలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని వైసీపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.సంపూర్ణ సామాజిక సాధికారతే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం సమగ్ర కుల గణనకు శ్రీకారం చుట్టింది. సమాజంలో అణగారిన వర్గాల వారికి సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఆరోగ్య, విద్యా ఫలాలు అందించేందుకు వీలుగా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని వైసీపీ సర్కార్ తెలిపింది. దాదాపు శతాబ్దం తరువాత చేస్తున్న కుల గణన ద్వారా రాష్ట్రంలో మరిన్ని పేదరిక నిర్మూలన పథకాలు, మానవ వనరుల అభివృద్ధితో పాటు సామాజిక అసమానతలు రూపుమాపేలా ప్రణాళిక రూపొందించవచ్చని పేర్కొంది. రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల కుల గణన కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం గత అక్టోబర్‌లో నిర్ణయించింది. ఇందులో భాగంగా వెనుకబడిన తరగతి కులాలైన వర్గానికి చెందిన ఉపకులాలు, వాటిలో జనాభా సంఖ్యను గణన చేయనున్నారు. మొత్తం 139 వర్గాలుగా బీసీ కులాలకు ఉపయుక్తంగా ఉండేలా గణన కార్యక్రమం ఉంటుందని మంత్రి తెలిపారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, చట్టసభల్లో ప్రాతినిధ్యం కోసం బీసీ కులాల గణన చేపట్టాలని గత కొన్నేళ్లుగా వెనుకబడిన వర్గాలకు చెందిన కులాల ప్రజలు కుల గణన చేపట్టాలని ప్రభుత్వాలను కోరుతున్నాయి. కుల గణనపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో కులగణన అమల్లో ఉంది. బీహార్ ప్రభుత్వం కులాల ఆధారంగా డేటాను సేకరించే ప్రయత్నాలు మొదలుపెట్టింది. పంజాబ్, ఒడిశా ప్రభుత్వాలు కూడా కుల గణనపై సమాచారాన్ని సేకరించేందుకు సర్వేలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నాయి. దీంతో ఏపీ ప్రభుత్వం కూడా కుల గణనపై ముందడుగు వేసింది.

# తెలంగాణ బీజేపీ మేనిఫెస్టో రిలీజ్ డేట్ ఫిక్స్

తెలంగాణలో పలు నగరాల పేర్లు మారుస్తామని మేనిఫెస్టోలో బీజేపీ పొందుపర్చినట్టు తెలుస్తోంది. మహారాష్ట్ర సహా మరికొన్ని రాష్ట్రాల్లో కూడా ఇలాంటి ప్రయత్నాలే చేసింది బీజేపీ. మహారాష్ట్రలోని ఔరంగాబాద్ పట్టణాన్ని ఛత్రపతి శంభాజీనగర్ గా, ఉస్మానాబాద్ పట్టణానికి ధరాశివ్ గా పేరు మార్చింది కేంద్రం. మహారాష్ట్రలో కూడా బీజేపీ కూటమి ఉండటంతో అక్కడ ఆ పని సులువుగా జరిగింది. గతంలో హైదరాబాద్ పేరును భాగ్యనగరంగా మారుస్తామని సంచలన వ్యాఖ్యలు చేశారు బండి సంజయ్. భైంసా పేరును మహీషగా మారుస్తామని కూడా ఆయన చెప్పారు. నిజామాబాద్ పేరుని ఇందూరుగా మార్చాలని గతంలో ఎంపీ ధర్మపురి అర్వింద్ డిమాండ్ చేశారు. ఈ పేరు మార్పు డిమాండ్లన్నీ ఇప్పుడు మేనిఫెస్టో హామీలుగా తెరపైకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. మధ్యప్రదేశ్‌లో రూ. 450కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని బీజేపీ మేనిఫెస్టోలో ప్రకటించింది. తెలంగాణలో కూడా ఆ హామీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. తెలంగాణలో ఈ హామీ ఇస్తే కచ్చితంగా రేపు సార్వత్రిక ఎన్నికల్లో కూడా గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గిస్తామని హామీ ఇవ్వాల్సి ఉంటుందని అందుకే ఆలోచిస్తోందని మరికొంత మంది నేతలు చెబుతున్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు నవంబర్ 23వ తేదీతో ముగియనున్నాయి. ఆ తర్వాత బీజేపీ జాతీయ నేతలంతా తెలంగాణలో మకాం వేయనున్నట్లు స్థానిక నేతలు చెబుతున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే తెలంగాణను చుట్టేశారు. మరోసారి.. నవంబర్ 25, 26, 27 తేదీల్లో వస్తారని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ప్రచారానికి చివరి వారం కీలకంగా మారనుంది. అలాగే, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల పార్టీ ముఖ్య నేతల తాకిడి రాష్ట్రానికి పెరుగుతుందని రాష్ట్ర బీజేపీ నేతలు చెబుతున్నారు.

# ముగిసిన నామినేషన్ల స్క్రూటినీ

నిబంధనలకు అనుగుణంగా లేని వాటిని అధికారులు తిరస్కరించారు. నవంబరు నెల 15 వరకు నామినేషన్‌ల ఉపసంహరణకు తుది గడువు ఉంది. ఈ లోపు పోటీ నుంచి తప్పుకోవాలనుకునే అభ్యర్థులు ఆ రోజు సాయంత్రం వరకు తమ నామినేషన్‌లను ఉపసంహరించుకోవచ్చు. ఈ నామినేషన్ ఉపసంహరణ కూడా పూర్తి అయితే ఏ నియోజకవర్గం నుంచి ఎంత మంది అభ్యర్థులు బరిలో ఉంటారనే సంఖ్య కచ్చితంగా తేలనుంది. ఈ నామినేషన్ల ఉపసంహరణ గడువులోపు చాలా మంది అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకునే అవకాశం ఉంది. వివిధ పార్టీల నుంచి తమకు టికెట్ దక్కలేదనే కోపంతో కొంత మంది ఇండిపెండెంట్లుగా, రెబల్ గా కూడా నామినేషన్లు వేసిన వారు ఉన్నారు. ఆ ఓట్లు చీలకుండా ఆయా అభ్యర్థులు వారికి నచ్చజెప్పి, బుజ్జగించి నామినేషన్లను ఉపసంహరించుకునేలా చేసే అవకాశం ఉంది.

### 30న ఎన్నికలు

తెలంగాణ అసెంబ్లీకి ఈ నెల 30న ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాలకు ఒకే విడతలో ఒకేరోజు పోలింగ్ నిర్వహించనున్నారు. డిసెంబర్ 3న మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్, మిజోరాం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతోపాటే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కూడా ఒకేరోజు వెల్లడించనున్నారు.

# బీఆర్ఎస్ పుట్టిందే ప్రజల కోసం

బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం అని కేసీఆర్ అన్నారు. తెలంగాణను రాకుండా చేసింది తెలంగాణ ప్రజలకు నీళ్లు అందకుండా చేసింది పార్టీ కాంగ్రెస్ పార్టీని మండిపడ్డారు. ఓటు అనేది ఐదు సంవత్సరాల భవిష్యత్తును నిర్ణయిస్తోందని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత నర్సంపేట నియోజకవర్గంలో 1,35,000 యాసంగి పంటలు పండుతున్నాయని అన్నారు.

### గుజరాత్‌లో కూడా 24 గంటల కరెంట్ లేదు

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి తెలంగాణలో ప్రచారం చేయడానికి వస్తారని గంగానది ఉండే ఉత్తరప్రదేశ్‌లో కూడా ఈ రోజుకు మంచినీళ్లు అందే పరిస్థితి లేదని కేసీఆర్ అన్నారు. తెలంగాణలో 24 గంటలు తాగునీరు అందుతోందని కేసీఆర్ అన్నారు. దేశ ప్రధాని మోదీ రాష్ట్రం గుజరాత్‌లో కూడా 24 గంటల కరెంటు లేదని ఒక తెలంగాణ లోనే 24 గంటల కరెంటు అందుతుందని చెప్పారు.

### ధరణిని తీసేస్తారట

రాష్ట్రంలో పెద్ద ప్రమాదం రాబోతుందని పార్టీల వైఖరులను ప్రజలు ఆలోచించాలని కేసీఆర్ కోరారు. భారతదేశంలో ప్రతి గిరిజన గూడానికి లంబాడి తండాలకు తాగునీటి ఇచ్చిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ వస్తే ధరణి తీసేస్తామని కాంగ్రెస్ ముఖ్య నేతలు మాట్లాడుతున్నారని ధరణితో రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చేశామని ధరణి తొలగిస్తే రైతులకు రైతుబంధు ఎలా పడాలని కేసీఆర్ ప్రశ్నించారు.

### తెలంగాణలో 24 గంటల విద్యుత్

రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదని మూడు గంటల కరెంటు ఇస్తే సరిపోతుందని కాంగ్రెస్ నేతలు చెప్తున్నారని కేసీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చేది మూడు గంటలేనని నొక్కి చెప్తున్నారని అన్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి శివ కుమార్ తెలంగాణ ఎన్నికల ప్రచారానికి వచ్చి వారి వద్ద వ్యవసాయానికి ఐదు గంటలు ఇస్తున్నామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ వస్తుందని గమనించలేదని కేసీఆర్ అన్నారు.

### కర్ణాటకలో 5 గంటలే కరెంట్

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత 12 గంటల వచ్చే కరెంటు ఐదు గంటలు చేశారని కేసీఆర్ చెప్పారు. టూరిస్టులు లాగా ఐదేళ్లకోసారి వచ్చే నేతలను కాకుండా స్థానికంగా ఉండే నేతలను గెలిపించాలని కోరారు. రాష్ట్రం తలసరి ఆదాయం 18 శాతం ఉండేదని, తెలంగాణ వచ్చాక ఇండియాలో తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందని కేసీఆర్ చెప్పారు.

### దేశానికి అన్నపూర్ణగా తెలంగాణ

అన్ని రంగాల్లో తెలంగాణ అగ్రస్థానంలో దూసుకుపోతోందని కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు మూడు కోట్ల టన్నుల ధాన్యం పండిస్తున్నట్లు చెప్పారు. మరో 2 ప్రాజెక్టులు పూర్తయ్యే స్థాయిలో ఉన్నాయని, వాటిని కూడా పూర్తి చేస్తే నాలుగు కోట్ల టన్నుల ధాన్యం పండించేందుకు వీలుంటుందన్నారు. దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ అవతరించే రోజు దగ్గరలోనే ఉందని కేసీఆర్ అన్నారు.

# నాంపల్లి అగ్ని ప్రమాదంలో అంతులేని విషాదం

13 సోమవారం ఉదయం 9:30 గంటలకు నాంపల్లి బజార్ ఘాట్ లోని భవనంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. 21 మందిని రక్షించగలిగాం. భవనం సెల్లార్ లో కెమికల్ డ్రమ్ములు పెట్టారు. ఆ డ్రమ్ముల వల్లే ప్రమాదం జరిగింది. బిల్డింగ్ లో ఫైర్ సేఫ్టీ లేకపోవడం గుర్తించాం.' అని అగ్ని మాపక శాఖ ప్రకటించింది.

### ఏం జరిగిందంటే.?

సోమవారం ఉదయం నాంపల్లి బజార్ ఘాట్ లోని అపార్ట్ మెంట్ లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. గ్రౌండ్ ఫ్లోర్ లోని గ్యారేజీలో కారు రిపేర్ చేస్తుండగా అక్కడే ఉన్న కెమికల్ డ్రమ్ములకు మంటలు అంటుకున్నాయి. ఈ క్రమంలో నాలుగో అంతస్తు వరకూ మంటలు వేగంగా వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది, పోలీసులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. 6 ఫైరింజిన్ల సాయంతో తీవ్రంగా శ్రమించి మంటలు అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో 9 మంది మృతి చెందారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు, ఓ చిన్నారి కూడా ఉన్నారు. ప్రమాద ధాటికి దట్టంగా పొగ అలుముకోగా 21 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిని పోలీసులు ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. భవనంలో చిక్కుకున్న వారిని నిచ్చెనల సాయంతో ఫైర్ సిబ్బంది రక్షించారు.

### కెమికల్ నిల్వలే కారణం

ఈ భవనం యజమాని రమేశ్ జైశ్వాల్ అపార్ట్ మెంట్ సెల్లార్ లో కెమికల్ నిల్వలు ఉంచి వ్యాపారం చేస్తున్నాడు. ప్రమాదం సమయంలో 30 డ్రమ్ములు పూర్తిగా కాలిపోగా, మరో 100 డ్రమ్ములను అగ్ని మాపక సిబ్బంది బయటకు తీసుకొచ్చారు. ప్లాస్టిక్ తయారీలో వాడే రసాయనాలు నిల్వ ఉంచడం వల్లే మంటలు ఒక్కసారిగా అంటుకుని వేగంగా వ్యాపించినట్లు తెలుస్తోంది. కెమికల్ డ్రమ్ములను చాలా రోజులుగా నిల్వ ఉంచినా ఎవరూ పట్టించుకోలేదని సమాచారం. ఇంతగా కెమికల్స్ నిల్వ చేసినా అపార్ట్ మెంట్ వాసులు గానీ, స్థానికులు గానీ ఎందుకు ఫిర్యాదు చేయలేదని అధికారులు ప్రశ్నించగా, అందుకు వారు మౌనం వహించినట్లు తెలుస్తోంది. మరోవైపు, రెగ్యులర్ గా తనిఖీలు చేపట్టని విజిలెన్స్ అధికారులు, సేఫ్టీ పరిశీలనలో జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యంపైనా విమర్శలు వస్తున్నాయి.

### కేసు నమోదు

నాంపల్లి బజార్‌ఘాట్ అగ్నిప్రమాదంపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. 304, 285, 286, ఐపీసీ 9 బీ(1) సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వివరించారు. పరారీలో ఉన్న భవన యజమాని రమేశ్ జైశ్వాల్ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టినట్లు తెలిపారు.

### పాఠాలు నేర్వలేదా.?

నాంపల్లి అగ్ని ప్రమాద ఘటన అందరినీ ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. గ్రేటర్ పరిధిలో జరిగిన భారీ ప్రమాదాలను అంతా గుర్తు చేసుకుంటున్నారు. స్వప్నలోక్ ఘటన సమయంలో జీహెచ్ఎంసీ అధికారులు హడావుడి చేశారని, అప్పుడు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో కమిటీ వేసినా ఫలితం లేకుండా పోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కమిటీ ఏర్పాటు తర్వాత 200 మందికి నోటీసులిచ్చారని, అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపణలు వస్తున్నాయి. తాజాగా, బజార్ ఘాట్ లో ప్రమాదం జరిగిన భవనంలో పరిమితికి మించి అంతస్తులు నిర్మించినట్లు తెలుస్తోంది. భవనం మొత్తం 4 ఫ్లోర్లు, పెంట్ హౌస్ నిర్మించారు. బిల్డింగ్ ఫైర్ సేఫ్టీ లేకపోవడం కూడా నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఇప్పటికైనా అధికారులు ముమ్మర తనిఖీలు చేసి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

### మృతుల కుటుంబాలకు పరిహారం

నాంపల్లి ప్రమాద ఘటనపై సీఎం కేసీఆర్, గవర్నర్ తమిళిసై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ప్రాంతాన్ని మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ సందర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల సాయం ప్రకటించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టినట్లు కేటీఆర్ వివరించారు.

ప్రమాదంపై పూర్తి స్థాయి దర్యాప్తు జరుగుతోందని, నివేదిక ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మరోవైపు, ప్రమాదానికి గల కారణాలు, తీసుకున్న చర్యలపై రెండ్రోజుల్లో నివేదిక ఇవ్వాలని సీఎస్ ను గవర్నర్ ఆదేశించారు. అటు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు సైతం ప్రమాద స్థలాన్ని సందర్శించారు. ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ యాడ్స్‌పై ఈసీ బ్యాన్

గులాబి రంగు కారుతో ప్రచార చిత్రాలను, వీడియోలను తయారు చేయించి ఆ పార్టీని ఓడగొట్టాలనే లక్ష్యంతో కారుకు పంక్చర్లు చేసి తోసేయడం లాంటి దృశ్యాలు దాదాపు అన్ని ప్రకటనల్లోనూ కనిపిస్తోంది.బీఆర్ఎస్ పార్టీ నేతలు అభ్యంతరాలు పెట్టే స్థాయిలో ఈ యాడ్స్ ఉంటున్నాయని వారు ఫిర్యాదు చేశారు.

సీఈవో వికాస్ రాజ్‌కు బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ యాడ్స్‌ను నిలిపేయాలని అన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియా ఛానెళ్లకు బహిరంగ లేఖ రాసింది. వైరల్ అవుతున్న కాంగ్రెస్ ప్రకటనలనే మరోసారి కొన్ని మార్పులతో కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌లో రీ పోస్ట్ చేసింది. ఆ వీడియోలో పైన బ్యాన్డ్ అని వేసింది. ఆ ప్రకటన చిత్రీకరణ సమయంలో ఎవరి భావోద్వేగాలు గాయపడలేదని, ఎవరినీ ఇబ్బంది పెట్టలేదని పేర్కొంది. కేవలం బీఆర్ఎస్ భావోద్వేగాలు తప్ప మరెవరికీ ఇబ్బంది లేదని క్యాప్షన్ పెట్టింది.

# ముగిసిన నామినేషన్ల స్క్రూటినీ

తిరస్కరణకు గురైనట్లు తెలుస్తోంది. రాజన్న సిరిసిల్లా జిల్లా వేములవాడలో 2 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. అటు కరీంనగర్ మానకొండూరులో కూడా ఏడుగురి నామినేషన్లను అధికారులు రిజెక్ట్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నుంచి 21 మంది అభ్యర్థులు నామినేషన్ లు వేయగా.. వాటిలో 18 మంది అభ్యర్థుల నామినేషన్ లు మాత్రమే ఆమోదం పొందాయి. సరైన పత్రాలు లేకపోవడంతో ముగ్గురి నామినేషన్‌లను అధికారులు రిజెక్ట్ చేశారు.

### 15 వరకూ నామినేషన్ల ఉపసంహరణకు గడువు

మొత్తం 119 నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 4,798 నామినేషన్‌లు దాఖలయ్యాయి. ఈ అన్ని నియోజవర్గాల్లో దాఖలైన నామినేషన్‌లను ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు) నేడు పరిశీలించారు.

# రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలి

చెప్పారని, పదేళ్లలో ఒక్క హామిని కూడా నెరవేర్చలేదన్నారు. కానీ మళ్లీ గెలిపించాలని అడుగుతున్నారని విమర్శించారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పూర్తి కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి చేయకుండా.. మన ప్రాంతాన్ని పాడు చేశారని ధ్వజమెత్తారు. దౌల్తాబాద్‌లో ఇక్కడ కట్టిన బడి, గుడి, తాగునీరు అన్నీ తాను తీసుకొచ్చినవేనని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. మహిళలకు ప్రతి నెలా రూ.2500 ఇస్తామన్నారు. రైతు భరోసా ద్వారా రైతులకు, కౌలు రైతులకు ప్రతీ ఏటా ఎకరాకు రూ.15వేలు అందిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతు కూలీలకు ప్రతీ ఏటా రూ.12 వేలు ఇస్తామన్నారు. పంట పండించే రైతులకు.. మద్దతు ధరకు అదనంగా మరో రూ.500 బోనస్ కింద కలిపి చెల్లిస్తామన్నారు. ఇల్లు లేని పేదలు ఇల్లు కట్టుకునేందుకు రూ.5లక్షలు అందిస్తామని చెప్పారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. అలాగే చేయూత పథకం ద్వారా రూ.4 వేలు పెన్షన్ అందిస్తామని చెప్పారు. కాంగ్రెస్ వస్తే రైతు బంధు బంద్ చేస్తామని, కేసీఆర్ మతిలేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. రైతుల కష్టాలు తెలుసని, రైతుబంధు తామెందుకు బంద్ చేస్తామని ప్రశ్నించారు. నరేందర్?రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక ఇసుక దందా, ట్రాక్టర్లపై కమిషన్లు తీసుకుంటున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో నారాయణపేట- కొడంగల్ ప్రాజెక్టుకు అనుమతులు తీసుకోస్తే.. నిర్మించకుండా వదిలేశారని విమర్శించారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పూర్తి కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు, రైల్వే లైన్, డిగ్రీ కాలేజ్ ఏవి తీసుకురాలేదని దుయ్యబట్టారు. మద్దూరులో తాగునీటి సమస్య వల్ల ఈ ఊరికి పిల్లనిచ్చే వాళ్లు కాదని.. తన హయాంలోనే కోయిల్ సాగర్ నుంచి నీటి వసతి కల్పించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మద్దూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, 100 పడకల హాస్పిటల్, స్టేడియం నిర్మిస్తామన్నారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతలను రెండేళ్లలో పూర్తి చేసి.. ఈ ప్రాంతానికి నీళ్లు తెచ్చే బాధ్యత కాంగ్రెస్‌దని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్.. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తానని చెప్పి మోసం చేశారని దుయ్యబట్టారు. తాను మాత్రం పంజాగుట్టలో రూ. 2000కోట్లతో ఇంద్రభవనం నిర్మించుకున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నియోజక వర్గంలో ఇల్లులేని వారికి ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు ఆర్థిక సాయం చేస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆడపిల్లల పెళ్లికి రూ. లక్షతో పాటు.. తులం బంగారం ఇస్తామన్నారు.

# టిక్కెట్ల కేటాయింపులో కొందరికి అన్యాయం

శరం లేకుండా సీఎం కుర్చీలో కేసీఆర్ కూర్చొని... బీజేపీ పార్టీని విమర్శిస్తున్నాడు. దళితులను సీఎం చేయక పోవడమే కాకుండా వారు అసమర్థులని కేసీఆర్ అన్నాడు. మొదటి దళిత, గిరిజన రాష్ట్రపతులను బీజేపీ పార్టీ చేసింది. సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ తనకు తానే సాటి. మోదీ ఒక సామాజిక ఉద్యమ వేదిక మీదికి రావడం అరుదైన సంఘటన. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తాం. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీసీ అభ్యర్థిని సీఎంగా చేయదు. ఈ సారి ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ఓటువేసి బీసీ అభ్యర్థిని సీఎం చేద్దాం అని కిషన్‌రెడ్డి అన్నారు.

# దీపావళి సంబరాల్లో అపశృతి

**- భార్యను కాపాడబోయి భర్త మృతి**

**హైదరాబాద్:** దీపావళి సంబరాల్లో అపశృతి చోటు చేసుకుంది. మల్కాజ్‌గిరిలో టపాసులు కాలుస్తుండగ దంపతులు మంటల్లో చిక్కుకున్నారు. భార్య చీరకు నిప్పంటుకోవడంతో ఆమెను కాపాడేందుకు ప్రయత్నించిన భర్త ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కుకొని మృతి చెందారు. భార్యకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను ఆస్పత్రికి తరలించారు. మల్కాజ్‌గిరి ప్రేమ్ విజయనగర్ కాలనీ వెంకటేశ్వర అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న రాఘవరావు (82) అతని సతీమణి రాఘవమ్మ (79) దీపాలు వెలిగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు భార్య చీరకు నిప్పంటుకుంది. ప్రమాదం నుంచి భార్యను కాపాడేందుకు ప్రయత్నించిన భర్త మంటల్లో చిక్కుకుపోయి మృతి చెందారు. భార్యకు 80 శాతం గాయాలు కావడంతో చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు.


# రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయి

**- బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్టే..!**

**- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ**

**హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయి అన్నారు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ.. రాష్ట్రంలో నిజంగా సీరియస్ గా పోటీలో ఉంటున్నారు అనేది రెండ్రోజుల్లో తేలబోతోదన్న ఆయన.. మాకు పొత్తులో భాగంగా కాంగ్రెస్, సీపీఎం, జన సమితి, వైఎస్ఆర్‌టీపీ మద్దతు ప్రకటించాయి అని తెలిపారు. రాష్ట్రంలో అనేక సమస్యలతో సతమతమవుతున్నారు.. నియామకాల విషయంలో నిరుద్యోగులను మోసం చేసింది బీఆర్ఎస్ పార్టీ.. దళిత బంధు పేరుతో అనేక ఇబ్బందులు పెట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టింది నిజమే అయినప్పటికీ.. అనేక చోట్ల డ్యామేజ్ జరిగింది.. పిల్లర్లు డ్యామేజ్ అయ్యింది మొదటిసారి%ోా% గతంలో కట్టిన ప్రాజెక్ట్ ల్లో అక్కడక్కడ ఇబ్బందులు ఉన్నప్పటికీ పిల్లర్లు దెబ్బ తినడం ఏంటీ అసలు? ఇసుకపై కట్టడం ఏమిటీ? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వారి ఫామ్ హౌస్ లు కళకళలాడుతున్నాయి%ోా% 15 ఎకరాల ఫామ్ హౌస్ ఉంటే ఎలా 2 వందల ఎకరాలకు వెళ్లింది? కొండపోచమ్మ ప్రాజెక్ట్ డైరెక్ట్ గా ఫామ్ హౌస్ లోకి ఎలా వెళ్తున్నాయి..? అని ప్రశ్నించారు నారాయణ.. కొత్తగా ఏ ప్రాజెక్ట్ వచ్చినా కల్వకుంట్ల కుటుంబానికి షేర్ ఉండాల్సిందే.. చిన్న మాల్ పెట్టిన షేర్ ఉండాల్సిందే.. హైదరాబాద్ చుట్టుపక్కల జరిగిన ప్రతి డెవలప్‌మెంట్ లో కల్వకుంట్ల కుటుంబానికి షేర్‌లు లేకుండా లేవు.. తీగల బ్రిడ్జిల్లో కూడా షేర్ లతోనే కట్టారు అంటూ సంచలన ఆరోపణలు చేశారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు.. అవినీతిని అయినా జనాలు ఒకానొక దశలో ఒప్పుకుంటారెమో.. కానీ, కల్వకుంట్ల కుటుంబానికి అహం పెరిగిపోయింది.. ఈ అహంతోనే ఈసారి అధికారం కోల్పోతున్నారు. ఈ అహనికి పునాదులు ఢిల్లీ లో ఉన్నాయి.. బీజేపీ అండ చూసుకుని బీఆర్ఎస్ ఇంతలా అహాన్ని ప్రదర్శిస్తోందని మండిపడ్డారు.బీజేపీ, బీఆర్ఎస్, వైసీపీ ముగ్గురు కలిసి దేశంలో డ్రామాలు చేస్తున్నారని దుయ్యబట్టారు నారాయణ.. జైల్ లో ఉండాల్సిన వారు బయట ఉంటున్నారు.. బయట ఉండాల్సిన వారు జైల్ లో ఉంటున్నారన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి నామినేషన్ వేసే రోజు రాష్ట్ర , కేంద్ర సంస్థలు దాడులు చేశాయని గుర్తుచేశారు. కానీ, ఈ రోజు సబితా ఇంద్రారెడ్డిపై చేసేది నిజమైన ఐటీ దాడులు కాదన్నారు. ఇక, ప్రధాని బీసీ, ఎస్సీ సభలు అంటున్నారు.. గతంలో చాలా సార్లు మందకృష్ణ ప్రధానిని కలిసే ప్రయత్నం చేశారు.. ఎన్నిసార్లు ప్రయత్నించినా కలవని ప్రధాని.. ఇప్పుడు ఎందుకు కలిశారు..? అని నిలదీశారు. ఎందుకు అన్ని డ్రామాలు ఆడారు స్టేజ్ పై.. మంచి నటులు కూడా అంతబాగా నటించరేమో.. అంటూ ఎద్దేవా చేశారు. కానీ, బీజేపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఇక్కడ సీట్లు పెరగవు.. బీజేపీ కన్నా నోటా ఓట్లు ఎక్కువ వస్తాయి.. బీజేపీ.. బీసీ, సామాన్యులకు, మైనారిటీ, ఎస్సీలకు వ్యతిరేకులు అని వ్యాఖ్యానించారు. కేంద్రంలో కూడా బీజేపీ పడిపోతుందని వారికి అర్థమైంది.. అందుకే అంత ఫ్రస్టేషన్ లో ఉన్నారన్నారు నారాయణ.. ఎన్నికలు కాబట్టి ఇన్నిసార్లు తెలంగాణకి తిరుగుతున్నారు.

# రేవ్ పార్టీ కాదు దీపావళి వేడుకలు హిమజ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ కొనసాగుతున్న నేపథ్యంలో నలుగురికి పైచిలుకు గుమ్మి కూడా కూడదు, తెలంగాణ ఎలక్షన్ కమిషనర్ వికాస్ రాజ్ స్పష్టం చేసిన విషయం విధితమే. కాగా ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తూ దీపావళి వేడుకలు నిర్వహించారు చిత్ర పరిశ్రమకు సంబంధించిన ఓ యాక్టర్. ఇలా వేడుకలు నిర్వహించిన వారు కొత్త చిక్కులను కొని తెచ్చుకుంటున్నారు.దీపావళి పర్వ దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నంలోని జేబీ విల్లాలో రాత్రి 1:30 గంటలకు పలువురు యాక్టర్లతో కలిసి వేడుకలను నిర్వహిస్తున్నారు అని పక్కా సమాచారంతో ఎస్ఓటీ పోలీసులు అర్ధరాత్రి సంఘటన స్థలానికి చేరుకొని చూడగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. చిత్ర పరిశ్రమకు సంబంధించిన మారెడ్డి హిమజ వేడుకలు నిర్వహించినట్లు పోలీసుల విచారణలో తేలింది. డీజే పాటలతో వారందరూ కూడా మద్యం మత్తులో తాగుతున్నట్టు పోలీసులు వివరించారు. ఈ వేడుకలకు ఎక్సైజ్ అధికారులు, స్థానిక పోలీసుల నుండి,ఎలక్షన్ కమిషనర్ కార్యాలయం నుంచి కానీ ఎటువంటి అనుమతి లేవని జెబి సొసైటీ నిర్వాహకులు గుర్తించడంతో ,దీనితో ఎస్ఓటి పోలీసులు స్థానిక లా అండ్ ఆర్డర్ పోలీసులకు సమాచారం చేరవేయగా సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి,ఒకరిని అదుపులోకి తీసుకున్నామని 9 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఎస్ఓటి , లాండ్ ఆర్డర్ పోలీసులు మద్యం కేసు ఎక్సైజ్ పోలీసుల పరిధిలో ఉంటుందన్నారు.సుమారు తొమ్మిది వేల రూపాయల విలువైన మద్యంను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ వేడుకల్లో పదుల సంఖ్యలో మహిళలు పాల్గొని డీజే మధ్య ఆడుతూ పాడుతూ ఎంజాయ్ చేశారని వివరించారు. అనుమతి లేకుండా వేడుకలు నిర్వహించడం,వేడుకల్లో మద్యం సేవించడం అనుమతికి మించి అత్యధికంగా మద్యం వినియోగించడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన అని చెప్పి పోలీసులు స్పష్టం చేశారు.

**ఇంట్లోనే ఉండి, దీపావళి వేడుకాలు..**



రేవ్ పార్టీ నిర్వహిస్తూ ఎస్ఓటి పోలీసులకు దొరికినట్లు వార్తలు రావడానికి తప్పు పట్టారు యాక్టర్ హిమజ. తాను ఇంట్లోనే ఉన్నాను ఎక్కడ ఏ రేవ్ పార్టీలో పాల్గొనలేదని స్పష్టం చేశారు. అందుకు సంబంధించి సెల్ఫ్ వీడియోను సోషల్ మీడియా ద్వారా అభిమానులకు ప్రజలకు వివరించారు. తాను ఇంట్లోనే ఉండి కుటుంబ సభ్యులతో కలిసి దివాళి వేడుకలు నిర్వహిస్తూ పూజల్లో ఉన్నామనివివరించారు.తమపై ఎటువంటి కేసులు నమోదు కాలేదని ఈ సందర్భంగా వివరన వచ్చారు.రేవు పార్టీ అంటే ఎక్కడో సిటీకి దూరంగా ఎవరు తిరగని ప్రాంతాల్లో నిర్వహించేది కానీ,వెంచర్ లో జేబీ వెంచర్ లో ఇంట్లోనే ఇటువంటి వేడుకలు నిర్వహించుకుంటే ఎలా రేవు పార్టీ అవుతుందని ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించారు. కొన్ని మీడియాలో వచ్చిన వార్తలను తెలుసుకొని రేవ్ పార్టీ ఎలా అవుతుందని వారిని ప్రశ్నించారు?ఇలాంటి తప్పుడు కథనాలతో సినిమా యాక్టర్ల జీవితాల్లో చీకట్లు నింపదని ఈ సందర్భంగా ఆమె మీడియాను కోరారు. మరొకవైపు పార్టీలో పాల్గొన్న అందరి పైన కేసులు నమోదు చేయాల్సిన అవసరం ఉంది కానీ , పోలీసులు అత్యుత్సాహంతో కేవలంపార్టీని నిర్వహించిన నిర్వాహకుల పైనే కేసు నమోదు చేసి చేతులు దులుపుకోవడం సరైన విధానం కాదుని పలు అనుమానాలకు దారితీస్తోంది.

## ఓ నువ్వు సాయన్న బిడ్డవా నా ఓటు నీకే బిడ్డ

### కంటోన్మెంట్లో అక్కాచెల్లెళ్ల పోటా పోటీగా ప్రచారం

### గులాబీ జెండాకే జై కొట్టిన మైనార్టీలు

### కంటోన్మెంట్ లో మైనార్టీల మద్దతు లాస్యనందిత కే



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్ ) కంటోన్మెంట్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందిత తన సహోదరి నివేదిత ఇరువురు ప్రచారంలో దూసుకు పోతున్నారు. నియోజకవర్గంలో పలు వార్డులలో అక్క చెల్లెలు విడివిడిగా ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ అభివృద్ధికి ఓటు వేయాలని సూచించారు.నివేదిత స్థానిక ఒకటో వార్డులోని చిన్నతో కట్ట,సెవెన్ టెంపుల్స్ ప్రాంతాల్లో మాజీ బోర్డ్ మాజీ ప్రెసిడెంట్ జక్కుల మహేశ్వర్ రెడ్డితో కలిసి ప్రచారం చేశారు. ఇంటింటికి ప్రచారం టిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.మైనార్టీలకు పెద్ద పీఠం వేస్తున్న ఘనత కేసీఆర్ సర్కారుదేనని ముస్లిం మైనార్టీ నేతలంతా స్పష్టం చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో బీఆర్ఎస్ జోరు మీదుంది. గులాబీ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు కొనసాగుతున్నాయి. 2వ వార్డు నుంచి ముస్లిం మైనార్టీ నేతలు వందలాదిగా బీఆర్ఎస్ లో చేరారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ జిఎంఆర్, భాస్కర్, మాజీ కౌన్సిలర్ నర్సింహ ముదిరాజ్ తో పాటు కుమార్ ముదిరాజ్, నరేశ్, శ్రీనివాస్, ఆంజనేయులు, బోయిన్ పల్లి మార్కెట్ మాజీ సభ్యులు దేవులపల్లి శ్రీనివాస్, జిలానీ, నర్సింహ, నాగరాజు, ప్రకాశ్, పొన్నాల బాబు, జహంగీర్ అజ్జు, నిహాల్ అహ్మద్, అబ్దుల్ వాహబ్, సలీం ఖాన్, మహ్మద్ జావీద్, సయ్యద్ ఆసిఫ్, సయ్యద్ జావీద్, ఖాజా నసీరుద్దీన్, రిజ్వాన్ అహ్మద్, ఇబ్రార్, తౌహీద్, రజాక్, కరీం, సాదత్ ఖాన్, ఖాజా పాషా, సయ్యద్ ఇర్ఫాన్, ఫర్దీన్, ఆరిఫ్, యూసుఫ్, అర్బాజ్, సైఫ్, హోటల్ వాలా బాబు భాయ్, షేక్ హుస్సేన్, బాబు భాయ్, ఎంఏ రషీద్, సయ్యద్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో యథేచ్ఛగా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘన

### నిబంధనలు ఉల్లంఘించిన అధికారులను విధుల్లో నుండి తొలగించాలి

జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్లో జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి సోమవారం నర్సింగాపూర్ గ్రామస్తులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకానికి అనుమతులు మంజూరు చేసి, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన అధికారులను తక్షణమే విధుల్లో నుండి తొలగించి, విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ ఒకవైపు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు, నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై వేటు వేస్తుండగా, జగిత్యాల జిల్లాలో యథేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ అధికారులకు అనుమతులు మంజూరు చేస్తుండడంతో జిల్లాలో యంత్రాంగం ఉందా అనుమానంకలుగుతోందన్నారు జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 437లో మట్టి తవ్వకాలకు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ మైనింగ్ అధికారులు క్వారీకి అనుమతులు మంజూరు చేశారన్నారు. చాంద్ పాషా అనే వ్యక్తి నర్సింగాపూర్ గ్రామ శివారులో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 437లో మట్టి తవ్వకాలకు జగిత్యాల మున్సిపాలిటీ పేరిట దరఖాస్తు చేయడంపట్ల జీవన్ రెడ్డి విస్మయం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీకి మట్టి అవసరమైతే మున్సిపాలిటీ అధికారులు అంచనా రూపొందించి, మైనింగ్ అధికారులకు దరఖాస్తు చేయాలి. మున్సిపల్ నుండి ఎటువంటి అంచనాలు రూపొందించకుండ, ఏ విధమైన బడ్జెట్ ఆమోదం లేకుండ జగిత్యాల మున్సిపాలిటికి సంబంధం లేకుండ దరఖాస్తు చేయటమేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ నిమిత్తం హరితహారం పేరిట మొక్కలు నాటుతుండగా పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అధికారులు పర్యావరణానికి విఘాతం కలిగించేలా అనుమతులు మంజూరు చేయడం ఏమిటని నిలదీశారు. గతంలో నర్సింగాపూర్ గ్రామస్తులు రాజకీయాలకు అతీతంగా ఏకగ్రీవంగా సర్వే నంబ 11-437లో మట్టి తవ్వకూడదని, ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందని,పర్యావరణానికి విఘాతం కలిగించొద్దని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేశారనీ గుర్తు చేశారు.చాంద్ పాషా క్వారీ కోసం అక్టోబర్ 21 నదరఖాస్తు చేసుకున్నాడు నవంబర్ 7న మట్టి తవ్వకాలకు మైనింగ్ అధికారులు అనుమతి



మంజూరు చేయగా, నర్సింగాపూర్ గ్రామ పంచాయతీ అక్టోబర్ 8న నర్సింగాపూర్ రోడ్డు వేసేందుకు మట్టి చాంద్పాషా క్వారీ నుండి మట్టి తీసుకునేందుకు గ్రామ సభ ద్వారా తీర్మానం చేయడం ఏమిటని అన్నారు.అధికారులు ఎన్నికల నిబంధనలకు లోబడి పనిచేయాల్సిన అవసరం ఉందా లేదా అని ప్రశ్నించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి, అనుమతులు మంజూరు చేసిన మైనింగ్ అధికారులతోపాటు, నర్సింగాపూర్ పంచాయతీ కార్యదర్శిని తక్షణమే విధుల్లో నుండి తొలగించి, విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ధర్పల్లి మండల కేంద్రంలో చెక్ పోస్ట్

### లేబర్ ఆఫీసర్ నరేందర్ రాజ్



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఎన్నికల కోడ్ నిబంధనల ప్రకారం మద్దుల్ క్రాస్ రోడ్ వద్ద వెహికల్ చెకింగ్ చేపట్టారు ఏమైనా కార్లలో గాని, బస్సులలో గాని, ఏమైనా అక్రమ రవాణా జరిగితే ఖచ్చితంగా మేము పట్టుకుంటాం లేబర్ ఆఫీసర్ నరేందర్ రాజ్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతి లేని మందు గానీ డబ్బులు గానీ ఇంకా ఎలాంటి మభ్యపెట్టి వస్తువులు గాని రవాణా చేయకూడదు ఒకవేళ చేస్తే అనుమతి



లేకుండా ఏ రకమైన రవాణా జరిగితే ఇంక డబ్బులు 50 వేల కంటే మించకుండా ఉంటే వదులుతాం కానీ 50,000 నుండి ఎక్కువ ఉంటే పట్టుకుంటాం అలాంటి దానికి ఏదైనా రసీదు ఉంటే వదిలేస్తాం రవాణా దారులకు ఒకటే తెలియజేయునది ఏమనగా ఏలాంటి అనుమతి లేని వాటిని రవాణా చేయకూడదు 24 గంటలు ఈ చెకింగ్ సెంటర్ పనిచేస్తుందని ఆయన వివరించారు

# అభివృద్ధి అంటే మోదీ మోదీ అంటే నే అభివృద్ధి

### ఉరు ఊరునా గడపగడప నా ఎన్నికల ప్రచారం

### ఎమ్మెల్యే అభ్యర్థి దినేష్ కులాచారి ప్రచారం

మోపాల్(ప్రశ్న న్యూస్) నిజాంబాద్ జిల్లా మోపాల్ మండల్ లో నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి దినేష్ కులాచారి ప్రచారం నిర్వహించారు.మోపాల్ మండల్ లో ఉరు ఊరునా గడపగడప నా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ మోడీ పాలనలో ఉన్న ప్రభుత్వం పదేళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో మనందరికీ తెలుసు ఒకప్పుడు జమ్ము కాశ్మీర్లో కాల్పులు హైదరాబాదులో బాంబు పేలుళ్లు, స్కాములు ఇలా ఎన్నో రకాలు జరిగాయి ఇప్పుడు అందులో ఒక్కటి కూడా లేకుండా అవినీతి లేని సమాజం సబ్కా కా సాత్ సబ్క వికాస్ అని అందరికీ అభివృద్ధి చెందాల అనే నినాదంతోని ముందు వెళుతూన్న అలాంటి నరేంద్ర మోడీ కావాలా అప్పుల కుప్పలు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ కావాలా ప్రపంచ దేశాలు మెచ్చుకుంటున్న మోడీ కావాలి ఆలోచించి కమలం గుర్తుకే ఓటేయండి మన గుర్తు కమలం గుర్తు నరేంద్ర మోడీ భారత ప్రధానిగా ఉన్నప్పుడు మన రాష్ట్రంలో కూడా బిజెపి ప్రభుత్వం ఏర్పడాలి డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే అభివృద్ధి కళ్ల కు కట్టినట్టు చూపెడతానని నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి దినేష్ కులచారి ప్రజల ముందు వాగ్దానం చేశారు. మోడీ మా పెద్దన్న అని బీసీ కులాలు ప్రజలు చెబుతున్నారు జరగబోయే ఎన్నికల్లో



భారతీయ జనతా పార్టీ అభ్యర్థి దినేష్ కులాచారి నీ అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. మోపాల్ మండల బిజెపి అధ్యక్షుడు రవి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి చెప్పిన హామీలలో ఒక్కటి కూడా నెరవేర్చకుండా ఎన్నికలు వస్తున్నాయి అన్న తరుణంలో ఉరుకుల పరుగుల మీద భూమి పూజలు, శంకుస్థాపనలు చేశారు అవన్నీ జరగనీ మాట కాబట్టి వాళ్లకు ముందే తెలిసి రెండు రోజులలో ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసి ప్రజలకు ఉచిత హామీలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. పది సంవత్సరాలు ఉన్నప్పుడు యాదికి రాలేదా ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టాలని ఓన్లీ ఇవి ఎలక్షన్ డ్రామా మాత్రమే మీరందరు గుర్తించుకోవాలి మానకు మోడీ కావాలి మోడీ ప్రభుత్వం రావాలి



మోడీ ఒకటే నిర్ణయం చేసుకున్నారు బీసీ బిడ్డ కుటుంబం లేదు పిల్లలు లేరు సంపాదించి దాసిపెట్టుకునేది లేదు అలాంటి వ్యక్తి మా బీసీ బిడ్డ కావడం మాకు అదృష్టం మోడీ గెలవాల అంటే కమలం పువ్వు గుర్తు మీద ఓటేసి నిజామాబాద్ రూరల్ అభ్యర్థి దినేష్ కులాచారి నీ గెలిపించుకుంటాం డబుల్ ఇంజన్ సర్కారు ఉంటే చాలా వరకు మంచి జరుగుతుందని మోపాల్ మండల బిజెపి అధ్యక్షుడు రవి అన్నారు ఈ కార్యక్రమంలో నిజాంబాద్ రూరల్ బిజెపి అభ్యర్థికి అక్కడ ఉన్న ప్రజలు బ్రహ్మరథం పడ్డారుగా వచ్చి మాకు సమస్యలు ఉన్నాయంటూ వివరించడం జరిగింది వాటిని మేము గెలిచిన తర్వాత అన్ని పరిష్కరిస్తామని రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి దినేష్ కులాచారి అన్నారు.

## అభివృద్ధి చేసే బిఆర్ఎస్ పార్టీకే పట్టం కడతామంటున్న ఏఎస్ రావు నగర్ డివిజన్ ప్రజలు

కాప్రా (ప్రశ్న న్యూస్) కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతుందని బలంగా నమ్ముతూ, ఏ.ఎస్.రావు నగర్ డివిజన్, పల్లె ప్యారడైజ్ కాలనీ అధ్యక్షులు దన్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో, కాలనీ వాసులందరూ కలిసి, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



కారు గుర్తుకు ఓటేసి పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామంటు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, సాయి రెడ్డి గోవర్ధన్ రెడ్డి, మల్లారెడ్డి, అమరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బండారి లక్ష్మారెడ్డికి భారీగా పెరుగుతున్న ఓటు బలం

కాప్రా ( ప్రశ్న న్యూస్) చర్లపల్లి డివిజన్, నాగార్జున నగర్ కాలనీకి విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని, కాలని అధ్యక్షులు బండి నర్సింగ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, కాలనీ వాసులు, మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, బిఆర్ఎస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూనే, తమ కాలనీలో ఉన్న సమస్యలన్నీ బండారి లక్ష్మా రెడ్డి కి విన్నవించారు. వారి సమస్యలన్నీ ఓపికగా విన్నటువంటి బండారి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, మీ కాలనీకి నాతోపాటు అధికారుల్ని తీసుకొచ్చి దగ్గరుండి డ్రైనేజీ, రోడ్లు,పార్క్ డెవలప్మెంట్, సీసీ కెమెరాల ఏర్పాటు చేపిస్తానని, అందుకు ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షులు డప్పు గిరిబాబు, సీనియర్ నాయకులు మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రఫీ, కాలనీ జనరల్ సెక్రెటరీ అప్పారావు, ట్రెజరర్ వెంకటేష్ , వైస్ ప్రెసిడెంట్ తోట వెంకన్న, విజయభాస్కర్, జాయింట్ సెక్రెటరీ విష్ణు సాయి ప్రసాద్, జగన్మోహన్ రెడ్డి, కాలనీ డైరెక్టర్ తిరుపతి యాదవ్, కాలనీ



అడ్వైజర్స్ పిట్టల నాగరాజు, కృష్ణ, కాలనీవాసులు లక్ష్మీకాంతయ్య, చిత్తయ్య , కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, సయ్యద్ సాదిక్, బాలు, యాదగిరి, విమల, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఉప్పల్ రూపురేఖలు మార్చే నాయకుడు బండారి లక్ష్మారెడ్డి



కాప్రా ( ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గంలో ఎవరికి ఏ అవసరం వచ్చినా కాదనకుండా, లేదనకుండా, అడిగిన వెంటనే స్పందించి ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటున్న ఆపద్బాంధవుడు, ఎంతటి సమస్యతో వెళ్ళినా, ఒక్క ఫోన్ కాల్తో అక్కడికక్కడే పరిష్కరించే దమ్మున్న నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి లాంటి ప్రజాసేవకుడు, ఉప్పల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉంటే మరింత అభివృద్ధి చెందుతుందని బలంగా నమ్ముతూ చర్లపల్లి డివిజన్ రామకృష్ణ కాలనీకి విచ్చేసిన బండారి లక్ష్మారెడ్డి కి మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలుకుతూ, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామంటూ ఏకగ్రీవ తీర్మానం చేశారు.

## కూకట్ పల్లి నియోజకవర్గ

# కారు చివరిదాకా చేరేనా.?

- ఈశాన్య కలిసొచ్చేనా.? ఇబ్బందులు సృష్టించేనా.? - ఎన్నికల అనుభవం లేని వారికి అధిక ప్రాధాన్యత.?
- పార్టీ సభ్యత్వం లేని వారికి బూతు ఇంచార్జ్ లు 56 బూతులు,159 ఏజెంట్లు.? - 2 ,3 పర్యాయాలు సార్వత్రిక ఎన్నికల్లో అనుభవం ఉన్న వారేక్కడా.?
- ఎంఐఎం నుంచి ఫోన్ అందుకే మహ్మద్ ఓమర్కి ప్రాధాన్యత.? - రేపటి ఎన్నికల్లో డివిజన్ మైనారిటీలు ఎటువైపు.?
- కూకట్పల్లి నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షుడు,డివిజన్ - మైనారిటీ సోదరులు సీరియస్.? - బోయిన్పల్లి డివిజన్లో 20 మంది మైనారిటీ నాయకులు
- ఒక్కొక్కరు 100ఓట్లతో సమానం.?- విజన్లో 70 వేల పైచిలుకు - ఓటర్లు 56 బూతులు, సీనియర్లకు ప్రాధాన్యత లేదని అంతర్గత గుసగుసలు
- స్థానిక నేతల అత్యుత్సాహంతో ప్రత్యర్థులకు కలిసొచ్చేనా.?
- రాబోయే ఎన్నికల కోసం గతంలో 300 మంది వీరసైనికులను గుర్తిస్తే, బాగోగులు చూసుకున్న వారి జాడేది.?





**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** కూకట్పల్లి నియోజకవర్గంలో 9డివిజన్లో అత్యధిక మెజారిటీ వచ్చే డివిజన్ బోయిన్పల్లి డివిజన్.గతంలో రెండు పర్యాయాలు గెలిచిన మాధవరం కృష్ణారావు.బోయిన్పల్లివాస్తుకి ఈశాన్యం మూల ఉందని,ఏ పని తలపెట్టిన బోయిన్ పల్లి నుండే ప్రారంభిస్తారు.ప్రజల సంక్షేమమే కాకుండా, చేసే ఏ మంచి పనైనా బోయిన్పల్లిలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం ఆయనకు కలిసి వస్తుంది. ఈ నేపథ్యంలో 2023 సార్వత్రిక ఎన్నికల్లో 100% అభివృద్ధి చేశానంటూ ప్రచారం ద్వారా ప్రజల్లోకి వెళుతున్న కృష్ణారావు, అభివృద్ధిని చూసి పలు ప్రార్టీలకు చెందిన నేతలు కార్యకర్తలు గులాబీ పార్టీలో చేరుతున్నారని పలు వేదికల పైన వెల్లడించిన విషయం విధితమే. కానీ కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన బోయిన్పల్లి డివిజన్లో నూటికి ఎనభై శాతం భారసాలో చేరి జై కేసీఆర్ అంటున్న కార్యకర్తలు. ఈ విధంగా కారు ఫుల్గా లోడై గేర్ పడక అడుగు ముందుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. గడిచిన మూడు రోజుల క్రితం మేక్మకు చెందిన గ్రూప్ మహిళలు గీతం నుంచి బిఆరెఎస్ వైపే ఉంటే వారిని స్థానిక నేతలు పార్టీలో చేరిక పేరుతో ఉన్నవారినే మళ్ళీ, మళ్ళీ కండువాలు కప్పిస్తున్నారు.ఇలా డబుల్ కార్యక్రమాలు నిర్వహిస్తూ, దేనికి సంకేతం ఇస్తున్నారో అర్థం కాలేదు.బోయిన్పల్లి డివిజన్లో లక్షకు పైగా ప్రజలు,సుమారు 70 వేల పైచిలుకు ఓటర్లు ఉన్నట్లు సమాచారం.ఉదాహరణకి డివిజన్లో 27 వేల మంది ఓటర్లు మైనార్టీలు ఉండగా, ఎంఐఎం పార్టీకి చెందిన ఓమర్న్, సాక్షాత్తు స్థానిక ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించి,నామినేషన్ దాఖలు చేసే సమయంలో ప్రచార రథంలో ఓమర్ కనిపించడం స్థానిక బోయినపల్లి డివిజన్ మైనార్టీ సోదరులకు నచ్చక అంతర్గత విభేదాలకు దారితీసింది. మరో విషయం ఏమిటంటే చేరిన వాళ్లే తిరిగి పార్టీలోకి మళ్లీ మళ్లీ చేరుతూ ఎమ్మెల్యేను పక్కదారి పట్టిస్తున్నారని స్థానిక భారాసా నేతలు గుసగుసలు పెడుతున్నారు. ఇది ఇలా ఉంటే బోయినపల్లి డివిజన్లో 56 బూతులు ఉండగా ఒక్కొక్క బూతుకి ఒక్కొక్క ఏజెంట్ ని నియమించాలి, కానీ ఎజెంట్ క్రింద మూడు నుంచి ఐదు మందితో కూడిన సభ్యులు ఉంటూ బూతులో ఏజెంటు విధులు నిర్వహిస్తాడు. డివిజన్లో మొత్తంగా 56 బూతుల్లో 56 మంది ఏజెంట్లు ఉండాల్సిన చోట కారు ఫుల్ అయింది, మరోవైపు స్థానిక బూతుల్లో కార్యకర్తలు నియమించడంలో స్థానిక నేతలకు తలకు మించిన భారంగా మారింది, ఈ నేపథ్యంలో బోయిన్ పల్లి డివిజన్లో 197 మంది ఏజెంట్లను నియమించిన్నట్లు విశ్వసనీయ సమాచారం.ఈచేరికల ప్రభంజనం కృష్ణారావు కి కలిసొచ్చేనా ? కడదాకా నడిచేనా ? బోయిన్పల్లి డివిజన్లో సీనియర్లు అసంతృప్తి సెగలతో లో లోన రగిలిపోతున్న బిఆర్ఎస్ కార్యకర్తలు. అసలు విషయం ఏమిటంటే నూతనంగా పార్టీలో చేరిన వారికి పెద్ద పీట వేస్తూ, సీనియర్లకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని తమలో తామే కుమిలిపోతున్నారు.

### బిజెపి,జనసేనకి కలిసొచ్చేనా.?

ఇదే విధానంను కొనసాగిస్తే బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి ముమ్మిరెడ్డి ప్రేమ్ కుమార్.ఈ లొస్కులను ఆధారం చేసుకుని స్థానిక యువత ఓటు బ్యాంకు ను కొల్లకొట్టడంలో అతిశయోక్తి లేదు. కూకట్పల్లి నియోజకవర్గంలోని తొమ్మిది డివిజన్లో యువత అత్యధికంగా ఉండడం జనసేన పార్టీ పట్ల ఆకర్షితులు కావడం, రేపు జరగబోయే ఎన్నికల్లో మాధవరం కృష్ణారావు ఓటు బ్యాంకు కొల్లగొట్టే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది.ఇప్పటికైనా బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేరికల పైన కాస్త ఫోకస్ తగ్గిస్తూ, బూతు బూతుల పైన దృష్టి సారించి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తే కానీ తన ఓటు బ్యాంకుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయి.ఇది కేవలం బోయిన్ పల్లి డివిజన్లో మాత్రమే చోటు చేసుకున్న పరిణామాలు,ఇదే తంతు నియోజకవర్గంలోని మిగతా డివిజన్లో ఇదే విధానం కొనసాగితే, ఆయన ఆలోచనలు తలకిందులయ్యే ఆకాశం ఎంతైనా ఉంది.

### కాంగ్రెస్ వైపు మైనారిటీలు.?

మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మూడు వేల పైచిలుకు ఓట్లు కాంగ్రెస్కు నమోదు కాగా కార్పొరేట్ ఎన్నికల్లో 1000కి పైచిలుక ఓట్లు నమోదు కాగా తాజాగా జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బోయిన్పల్లి డివిజన్ లో భారసా వ్యవహారం ఇలానే కొనసాగితే మాత్రం కాంగ్రెస్ పార్టీ కి కలిసొచ్చే అంశం ఏమిటిఅంటే,ఆసంఖ్య 10 రెట్లు పెరిగే అవకాశం ఉంది.. రేపటి ఎన్నికల్లో ఎటువైపు ఈ ఫలితాలు నిర్ణయిస్తాయో అగమ్య గోచరంగా టిఆర్ఎస్ ఓటు బ్యాంకు మారనుంది? ఏది ఏమైనా కూకట్పల్లిలో బరిలో నిలిచిన త్రిమిక పోటీలో రాజకీయ సమీకరణాలు రోజురోజుకీ కీలక మార్పులకు వేదికైంది బోయినపల్లి డివిజన్.

# ఎన్నికల కోడ్‌లోనూ నిజాంపేట్‌లో దర్జాగా భూ కబ్జాలు

**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** ఓవైపు రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండగా నిజాంపేట్ కార్పొరేషన్‌లో మాత్రం ప్రభుత్వ భూముల కబ్జాల పర్వం కొనసాగుతూనే ఉంది. బీజేపీ నిజాంపేట్ అధ్యక్షులు ఆకుల సతీష్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ నిజాంపేట్ సర్వేనెంబర్ 82, 96, 191 సర్వే నెంబర్ల యందు గతంలో ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేస్తున్నప్పుడు రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కూల్చివేయడం జరిగిందని, అధికారులంతా ఎన్నికల పనుల్లో నిమగ్నమైతే కబ్జాదారులు మాత్రం అధికార పార్టీ నేతల అండదండలతో అధికారులతో మళ్ళీ అవే ప్రభుత్వ భూములు కబ్జా చేసి దర్జాగా నిర్మాణాలు చేస్తున్నారని, మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గతంలో కూల్చివేసినా మళ్లీ కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు ఎందుకు నమోదు చేయడం లేదని, కూల్చివేయకుండా ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టడం లేదని ప్రశ్నించారు.

ఇదంతా చూస్తే అధికారులు, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు కబ్జాదారులతో కుమ్మక్కైనట్లు ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ కి ఓటు వేసి గెలిపిస్తే ప్రభుత్వ భూములన్ని కాపాడి, ప్రజా అవసరాలకు వినియోగిస్తామని, ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.




# ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పీర్జాదిగూడ శ్రీకర హాస్పిటల్ యజమాన్యం

- పీర్జాదిగూడ శ్రీకర హాస్పటల్ ఫార్మసీలో దారుణం
- డబ్బులు పర్సంటేజ్ వస్తదని ఇష్టం వచ్చిన వాళ్లకు ఫార్మసీ అప్పగించడం ఇది శ్రీకర హాస్పటల్ యజమానియం నిర్ణయం
- ఇన్ఫెక్షన్ బాధతో వచ్చిన మహిళకు ఒక టాబ్లెట్ కి మరొక టాబ్లెట్ ఇచ్చిన వైనం
- రోజు రోజు మితిమీరి పోతున్న ప్రైవేట్ హాస్పిటల్ యజమాన్యం
- పర్సంటేజు ఆశీస్సులు ఫార్మసీ ల విషయంలో ఫార్మసీలను ప్రోత్సహిస్తున్న శ్రీకార హాస్పటల్ సిబ్బంది
- గతంలో అనేకసార్లు ఫిర్యాదు అందిన పట్టించుకోని జిల్లా వైద్య అధికారి.? - ఇలాంటి సంఘటన పీర్జాజిగూడలోని శ్రీకర హాస్పటల్కి కొత్తేం కాదు



**పీర్జాదిగూడ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండల్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ వరంగల్ జాతీయ హైవే వద్ద కె.ఎల్.ఎమ్ షాపింగ్ మాల్ పక్కన శ్రీకర హాస్పిటల్ లో దారుణం చోటుచేసుకుంది. పోచారం కు చెందిన దివ్య (30) మహిళా ఇన్ఫెక్షన్తో తో బాధపడుతూ నవంబర్ 8 న శ్రీకర హాస్పిటల్లో డాక్టర్ కి చుపించుకుంది.ఇన్ఫెక్షన్ బాధతో వచ్చిన మహిళకు ఒక టాబ్లెట్ రాస్తే వేరే టాబ్లెట్లు ఇచ్చారని ఫార్మసీ ముందు ఆందోళన చేశారు. టాబ్లెట్స్ వాడిన మహిళకు సైడ్ ఎఫెక్ట్స్ వచ్చాయంటూ ఆందోళన చేశారు. వేరే మెడిసిన్ ఇవ్వడం వల్ల కడుపులో నొప్పి దురదలు వస్తున్నాయని తీవ్ర ఇబ్బంది పడుతున్న బాధితురాలు ఆగ్రహం వ్యక్తం చేసింది. సరైన సమాధానం ఇవ్వని శ్రీకర హాస్పిటల్ యాజమాన్యం. ఇప్పటికైనా జిల్లా వైద్య అధికారి స్పందించి శ్రీకర హాస్పిటల్ పై తగిన చర్యలు తీసుకోవాలంటూ స్థానిక ప్రజలు కోరుతున్నారు.

SRIKARA HOSPITALS




## కారు వేగానికి ఉప్పల్ నియోజకవర్గంలో

# ప్రతిపక్ష పార్టీలు ఆగం

- నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ , బిజెపి పార్టీ, కార్యకర్తలు ఖాళీ
- ఏకగ్రీవ తీర్మాలతో కాలనివాసులు బీఎల్ఆర్ కు బ్రహ్మరథం
- ఉప్పల్ నియోజకవర్గం లో బండారి లక్ష్మారెడ్డి విజయం ఖాయమని ప్రజల గుసగుసలు






**కాప్రా (ప్రశ్న న్యూస్)** బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముందు చూపుతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించి క్షేత్రస్థాయిలో ప్రచారం చేసుకోమని అభ్యర్థులను ప్రకటించడంతో అభ్యర్థులు తమ నియోజకవర్గాల్లో ప్రతిపక్ష పార్టీల కంటే ముందుగానే ప్రజలను కలిసి తమ పార్టీకి ఓటు వేయాలని సమస్యలు ఏమైనా ఉంటే తీరుస్తామని ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రతిపక్ష నాయకుల కంటే నియోజకవర్గాన్ని రెండుసార్లు పర్యటించిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు.ఉప్పల్ నియోజకవర్గంలో కారు స్పీడ్ కు ప్రతిపక్షాలు కనుచూపులో మేర కనిపియ్యకుండా పోయారంటే ఉన్న కార్యకర్తలు కూడా హస్తానికి, కమలానికి బాయ్ బాయ్ చెప్పి బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలు నాయకులు చేరుతున్నారు. ఉప్పల్ నియోజకవర్గ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి చేసిన సేవలే నిదర్శనమని, ఎన్నికల ముందే ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రజలకు నేనున్నానని చెప్పే నాయకుల కంటే ప్రజా సమస్యలు ఎక్కడున్నాయో తెలుసుకొని వారి సమస్యలను తీర్చడంలో బండారి లక్ష్మారెడ్డికి ఉప్పల్ నియోజకవర్గంలో సాటి ఎవరూ లేరని బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎంతో మందిని ఆదుకొని తనకు తోచిన సహాయాన్ని అందిస్తూ ప్రభుత్వపరంగా ప్రజలకు రావలసిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారు. నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో తానున్నానని చెప్పడంలో లక్ష్మారెడ్డికి సాటి లేరని, నియోజకవర్గంలో చేపించిన సర్వేల్లో లక్ష్మారెడ్డి పేరు ఉండడంతో అధిష్టానం లక్ష్మారెడ్డికి ఉప్పల్ నియోజకవర్గ సీటును కేటాయించడంతో అలుపెరగని కార్యకర్తగా ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గంలో ఎక్కడి గడపలేదని వెళ్ళని కాలనీ లేదని కలవని కాలనీ సంఘాల అధ్యక్షులు లేరని కుల సంఘాల నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని తన బలాన్ని తన బలగాన్ని పెంచుకుంటూ ప్రతిపక్ష పార్టీలకు కనుచూపుమేరైనా కనిపియ్యకుండా తన ప్రత్యర్థుల గుండెల్లో తన బలాన్ని తన బలగాన్ని చూపిస్తూ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాకముందే నియోజకవర్గానికి వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేపించి ప్రజల మనసును గెలుచుకున్నారు. కొన్ని కాలనీలు ఇండస్ట్రీ ఏరియాలో ఉంటే వాటిని రెసిడెన్షియల్ ఏరియాలో మార్పించి నియోజకవర్గ ప్రజల గుండెల్లో నిలిచిన నేతగా ప్రజలు ఆరాధిస్తున్నారు. నియోజకవర్గం లో కార్యకర్తల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు కాంగ్రెస్ బిజెపి పార్టీలను వదిలి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారంటే లక్ష్మారెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి నియోజకవర్గంలో ప్రజలంతా జేజేలు పలుకుతున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఏకగ్రీవ తీర్మానాలు కాలనీలలో చేసి కారు గుర్తుకు ఓటు వేస్తామని లక్ష్మారెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపిస్తామని కాలనీవాసులు ఏకగ్రీవ తీర్మానం చేయడం ఉప్పల్ నియోజకవర్గంలో చర్చనీయంగా మారింది.





# తండ్రిని హత్య చేసిన తనయుడు

రుద్రూర్( ప్రశ్న న్యూస్) రుద్రూర్ మండల కేంద్రానికి చెందిన నక్క సాయిలు అలియాస్ (ఛత్రపతి) (30), అను వ్యక్తి (గూండ్ల) తన తండ్రి నక్క పోశెట్టి (45)ని హత్య చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సిఐ జయేష్ రెడ్డి, ఎస్ఐ నీరేష్ తెలిపిన వివరాల ప్రకారం నక్క పోశెట్టి అప్పు డబ్బుల కోసం ఇంట్లో తరచూ గొడవలు చేయడంతో విసుగు చెందిన సాయిలు ఎలాగైనా తన తండ్రిని చంపాలని పథకం వేసుకున్నాడని, శనివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో నక్క సాయిలు తన తండ్రి పోశెట్టిని శాలువాతో గొంతు బిగించి హత్య చేసి, పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు డాగ్ స్క్వాడ్ తో ఘటన స్థలానికి చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# ఆర్టిఐ కి సమాధానాలు ఇవ్వని ఎంఈఓ శశిధర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ మండలంలోని కొన్ని పాఠశాలల సర్టిఫైడ్ కాపీలు, డాక్యుమెంటర్ల కోసం మండల విద్యా అధికారి, జిల్లా విద్యా అధికారికి ఆర్టీఐ దరఖాస్తును దాఖలు చేశారు.దరఖాస్తుదారు తన దరఖాస్తును పోస్ట్ ద్వారా ఎంఈఓ డి ఈ ఓ కి ఆర్టిఐ అప్లికేషన్ 1 ఆగస్టు 2023న పోస్ట్ ద్వారా పంపబడింది. 30/9/2023న దరఖాస్తుదారు డీఈవో నుండి లేఖను స్వీకరించారు. ఆర్‌టిఐ సమస్యను పరిష్కరించడానికి ఎంఇఒను ఆదేశిస్తారు. అయితే ఆర్టీఐ కార్యకర్తకు కావాల్సిన సమాచారాన్ని ఎంఈఓ ఇప్పటి వరకు అందించలేదు .ఎంఈవో చట్టాన్ని పక్కన పెట్టడంతో పాటు డీఈవో ఆదేశాలను కూడా పక్కన పెట్టారు.ఆర్టీఐ దరఖాస్తుదారుడికి మండల విద్యాశాఖ అధికారి ఎలాంటి సమాచారం అందించలేదు. ఆర్ పి ఏ ద్వారా మండల విద్య అధికారికి అతని దరఖాస్తు కోసం సమాచారాన్ని కోరడం జరిగింది.2023 సెప్టెంబరు 17న అదే లేఖ ఎంఈఓ కి అందించారు. దరఖాస్తుదారు నుండి లేఖ వచ్చిన తర్వాత కూడా, మండల విద్యాశాఖ అధికారి ఆర్.టి.ఐ దరఖాస్తుదారునికి ఎటువంటి సమాచారం ఇవ్వలేదు ఉప్పల్ మండల విద్యాశాఖ అధికారి శశిధర్. ఆర్.టి.ఐ దరఖాస్తుదారునికి పాఠశాలలకు సంబంధించిన సమాచారాన్ని ఎంఈఓ ఎందుకు అందించడం లేదని దరఖాస్తుదారుడు ప్రశ్నిస్తున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588